కటకచంద్రః	౨౯-	౯-	౪
సింహరవిః	౬-	౨౯,	౧౮
కన్యాబుధః	౧౨-	౧౬-	౪౫
తులాశుక్రః	౨౨,	౯-	౪౬
వృశ్చికకుజః	౯-	౨౩-	౧
ధనుగురుః	౧౩-	౨౮-	౩౬
మకరశనిః	౫-	౧౭-	౨౭
కుంభశనిః	౫,	౧౭-	౨౭
మీనగురుః	౧౩-	౨౮-	౩౬

౧ అపసవ్యచక్ర మహాద్దశా,
రో, మృ, విశా, శ్రవణములకు ప్రథమపాదమందు,
వృశ్చికకుజదశా సంవత్సరములు ౭కి భుక్తివాక్యము,
ధనస౧౦ శ్లో౧౧త్రి౧౨పం౧రాం౨౫ ౩మి౫వట సం॥ ౮౬
ధనుస్సుజీవం-కర్కటకము దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
ధనుర్గురుః	౯-	౨౩-	౧
మకరశనిః	౩,	౨౭-	౧౩
కుంభశనిః	౩-	౨౭-	౧౩
మీనగురుః	౯-	౨౩-	౧
మేషకుజః	౬-	౨౫-	౭
వృషభశుక్రః	౧౫-	౧౮-	౫౦
మిథునబుధః	౮-	౨౩-	౪౩
సింహరవిః	౪-	౨౬-	౩౧
కర్కటకచంద్రః	౨౦-	౧౫-	౨౧

౨ అపసవ్యచక్రమహాద్దశా,
రో, మృ, వి, శ్రవణములకు రెండవపాదమందు
తులాశుక్ర దశా సంవత్సరములు ౧౬ కి భుక్తివాక్యము,
తాటసాం౭దరాత్ర ౧౨ త్యు౧౧ న్ని ౧౦ ధి౯ దారసా౭ సం॥౮౩
కన్యాజీవము - తులా దేహము,

అంతర్దశలు,	మా-	ది-	ఘ,
కన్యాబుధః	౨౦-	౨౪-	౩౪
తులాశుక్రః	౩౭-	౦-	౨౨
వృశ్చికకుజః	౧౬-	౫-	౪౭
మీనగురుః	౨౩-	౩-	౫౯
కుంభశనిః	౯-	౭-	౩౫
మకరశనిః	౯-	౭-	౩౫
ధనుర్గురుః	౨౩-	౩-	౫౯
వృశ్చికకుజః	౧౬-	౫-	౪౭
తులాశుక్రః	౩౭-	౦-	౨౨

౩ అపసవ్యచక్రమహాద్దశా,
రో; మృ, వి, శ్రవణములకు, మూడవపాదమందు,
కన్యాబుధదశాసంవత్సరములు౯ కి భుక్తి వాక్యము,
చటమూ౫భో౪౫౩రా౨యు౧ధ౯ నాగం౯ ౦౧ సం॥౮౫
కన్యాజీవము-కుంభం దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
కన్యాబుధః	౧౧-	౧౩-	౪
సింహరవిః	౬-	౧౦-	౩౫
కటకచంద్రః	౨౬-	౨౦-	౨౮
మిథునబుధః	౧౧-	౧౩-	౪
వృషభశుక్రః	౨౦-	౯-	౫౩
మేషకుజః	౮-	౨౬-	౪౯
ధనుర్గురుః	౧౨-	౩౧-	౧౧
మకరశనిః	౫-	౨-	౨౮
కుంభశనిః	౫-	౨-	౨౮

౪ అపసవ్యచక్రమహద్దశా,
రో,మ,వి,శ్రవణములకు, నాలగవ
పాదమందు.
సింహరవిదశాసంవత్సరములు౫కి-
భుక్తివాక్యము,
త్రి౧ శ్రు౧౨ అవిశ త్తటనశసిం౮
సం॥ ౧౦౦
మీనంజీవము-వృశ్చికం దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మీనగురుః	౬-	౦-	౦
మేషకుజః	౪-	౬-	౦
వృషభశుక్రః	౯-	౧౮-	౦
మిధునబుధః	౫-	౧౨-	౦
సింహరవిః	౩-	౦-	౦
కటకచంద్రః	౧౨-	౧౮-	౦
కన్యాబుధః	౫-	౧౨-	౦
తులాశుక్రః	౯-	౧౮-	౦
వృశ్చికకుజః	౪-	౬-	౦

౫ అపసవ్యచక్రమహద్దశా,
మృ,పూ,ఫ,అను,ధనిష్ఠలకు,ప్రథమ
పాదమందు,
కటక చంద్ర దశా సంవత్సరములు
౨౧కి, భుక్తివాక్యము,
త్రి౧౨తు౧౧ర్వి౧౦థి ౯దా౫స౭
చటమూ౫ఖార సం॥ ౬౮
మీనముజీవము, కటకము దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మీనగురుః	౨౯,	౯-	౪
కుంభశనిః	౧౧-	౨౧-	౩౮
మకరశనిః	౧౧-	౨౧-	౩౮
ధనుర్గురుః	౨౯-	౯,	౪
వృశ్చికకుజః	౨౦-	౧౫-	౨౧
తులాశుక్రః	౪౬-	౨౬-	౩౦
కన్యాబుధః	౨౬-	౧౧-	౧౦
సింహరవిః	౧౪-	౧౯-	౩౨
కటకచంద్రః	౬౧-	౧౬-	౩

౬ అపసవ్యచక్రమహద్దశా,
మృ,పూఫ,అనూ,ధనిష్ఠలకు, రెండవ
పాదమందు,
మిధునబుధదశాసంవత్సరములు౯కి
భుక్తివాక్యము,
౪౩ రా౨యు౧ర్భానం౧౦ క్షే౧౭త్ర
౧౨పారః౧—స ॥౮౩,
మిధునంజీవము— వృషభం దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మిధునబుధః	౧౧-	౨౧-	౧౮
వృషభశుక్రః	౨౦-	౨౪-	౩౫
మేషకుజః	౯-	౩-	౧౫
ధనుర్గురుః	౧౩-	౦-	౨౨
మకరశనిః	౫-	౬-	౯
కుంభశనిః	౫-	౬-	౯
మీనగురుః	౧౩-	౦,	౨౨
మేషకుజః	౯-	౩-	౧౫
వృషభశుక్రః	౨౦-	౨౪-	౩౫

౭ అపసవ్యచక్రమహద్దశా,
మృ,పూఫ,అనూ,ధనిష్ఠలకు, మూడవ పాదమందు.
వృషభ శుక్ర దశాసంవత్సరములు ౧౬కి భుక్తివాక్యము.
గౌ౩మా౫వారచాటన౭దాలత్రి
౧౨త్తు౧౧న్న౧౦—సం॥ ౮౫
మిధునంజీవము—మకరము దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మిధునబుధః	౨౧,	౯,	౫౩
సింహారవిః	౧౨,	౮,	౪౯
కటకచంద్రః	౪౭,	౧౩,	౩
కన్యాబుధః	౨౧,	౯,	౫౩
తులాశుక్రః	౩౬,	౪,	౧౪
వృశ్చికకుజః	౧౫,	౨౪,	౨౧
మీనగురుః	౨౨,	౧౭,	౩౯
కుంభశనిః	౯,	౧,	౪
మకరశనిః	౯,	౧,	౪

౮ అపసవ్యచక్రమహద్దశా.
మృ,పూఫ,అను,ధనిష్ఠలకు నాలగవ పాదమందు.
మేషాంగారక దశాసంవత్సరములు ౭కి-భుక్తివాక్యము.
ధీజలసి౭తటమి౫వాంరగా౩ర౨
కుని—సం॥౧౦౦-
ధనుస్సుజీవము—మేషం దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
ధనుగురుః	౮,	౧౨,	౦
వృశ్చికకుజః	౫,	౨౬,	౨౪
తులాశుక్రః	౧౩,	౧౩,	౧౨
కన్యాబుధః	౭,	౧౬,	౪౮
సింహారవిః	౪,	౬,	౦
కటకచంద్రః	౧౭,	౧౯,	౧౨
మిధునబుధః	౭,	౧౬,	౪౮
వృషభశుక్రః	౧౩,	౧౩,	౧౨
మేషకుజః	౫,	౨౬,	౨౪

౯ అపసవ్యచక్రమహద్దశా,
ఆర్ద్ర,ఉఫ,జ్యే,శతభిషములకు
ప్రథమపాదమందు
మీనగురుదశాసంవత్సరములు ౧౦కి
భుక్తివాక్యము,
ధర్నానం౧౦తే౧౧౧త్రి౧ఽపగారా౦౨౫
౩మే౫వర—సం॥ ౮౬
ధనుస్సుజీవము—కటకము దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
ధనుగురుః	౧౩-	౨౮,	౩౬
మకరశనిః	౫,	౧౭,	౨౭
కుంభశనిః	౫,	౧౭,	౨౭
మీనగురుః	౧౩,	౨౮,	౩౬
మేషకుజః	౯,	౨౩,	౧
వృషభశుక్రః	౨౨,	౯,	౪౬
మిధునబుధః	౧౭,	౧౬,	౪౫
సింహారవిః	౬,	౨౯,	౧౮
కటకచంద్రః	౨౯,	౯,	౪

౧౦ అపసవ్యచక్రి మహాద్దశా.
ఆర్ద్ర, ఉఫ, జ్యే, శతభిషజ ములకు, రెండవ ఫాదమందు,
కుంభశనిదశాసంవత్సరములు ౪ కి, భుక్తివాక్యము.
తా౬స్థా౭దల౮త్రి౧౨త్ఝు౧౧స్ని౧౦
ధ్రిదా౮స్థా౭—సం॥౮౩
కన్యాజీవము- తులా దేహము,

అంతర్దశలు	మా-	ది-	ఘ-
కన్యాబుధః	౫,	౬,	౮
తులాశక్రః	౯,	౭,	౩౫
వృశ్చికకుజః	౪,	౧,	౨౭
మీనగురుః	౫,	౨౩,	౩౦
కుంభశనిః	౨,	౯,	౨౪
మకరశనిః	౨,	౯,	౨౪
ధనుగురుః	౫,	౨౩,	౩౦
వృశ్చికకుజః	౪,	౧,	౨౭
తులాశుక్రః	౯,	౭,	౩౫

౧౧ అపసవ్యచక్రి మహాద్దశా,
ఆర్ద్ర, ఉఫ, జ్యే, శతభిషజములకు మూడవ పాదమందు.
మకరశనిదశాసంవత్సరములు ౪ కి భుక్తివాక్యము,
చ౬మూ౫భో౪గి౩రా౨యు౧ధ్రన
౧౦క్షం౦౧౧—సం॥౮౫
కన్యాజీవము-కుంభ దేహము,

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
కన్యాబుధః	౫,	౨,	౨౮
సింహరవిః	౨,	౨౪,	౪౨
కటకచంద్రః	౧౧,	౨౫,	౪౬
మిథునబుధః	౫,	౨,	౨౮
వృషభశుక్రః	౯,	౧,	౪
మేషకుజః	౩,	౨౮,	౩౫
ధనుగురుః	౫,	౧౯,	౨౫
మకరశనిః	౨,	౭,	౪౬
కుంభశనిః	౨,	౭,	౪౬

౧౨ అపసవ్యచక్రి మహాద్దశా,
ఆర్ద్ర, ఉఫ, జ్యే, శతభిషజములకు, నాలగవ పాదమందు.
ధనుగురుదశాసంవత్సరములు ౧౦ కి భుక్తివాక్యము,
త్రి౧౨పు౧౦౨గు౩ణా౫వి౪త్తు౬న౭
హి౮—సం॥౧౦౦,
మీనంజీవము- వృశ్చికము దేహము,

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మీనగురుః	౧౨,	౦,	౦
మేషకుజః	౮,	౧౨,	౦
వృషభశుక్రః	౧౯,	౬,	౦
మిథునబుధః	౧౦,	౨౪,	౦
సింహరవిః	౬,	౦,	౦
కటకచంద్రః	౨౫,	౬,	౦
కన్యాబుధః	౧౦,	౨౪,	౦
తులాశుక్రః	౧౯,	౬,	౦
వృశ్చికకుజః	౮,	౧౨,	౦

౯ చక్రమహాదశా-
ఆర్ద్ర, ఉష, జ్యే, శతభిషములకు
ప్రథమపాదమందు
మీనగురుదశాసంవత్సరములు ౧౦కి
భుక్తివాక్యము,
త్రి౧౨తను౧౧న్ని౧౦ధి ౯దారాస౭
చటమూ౫భా౪ స౦॥ ౬౮
మీనముజీవము, కటకము దేహము

అంతర్దశలు	మా-	ది-	ఘ-
మీనగురుః	౧౩-	౨౮-	౩౬
కుంభశనిః	౫-	౧౭-	౨౭
మకరశనిః	౫-	౧౭-	౨౭
ధనుర్గురుః	౧౩-	౨౮-	౩౬
వృశ్చికకుజః	౯-	౨౩-	౧
తులాశుక్రః	౨౨-	౯-	౪౬
కన్యాబుధః	౧౨-	౧౬-	౪౬
సింహారవిః	౬-	౨౯-	౧౮
కటకచంద్రః	౨౯-	౯-	౪

౧౦ చక్రమహాదశా,
ఆర్ద్ర, ఉష, జ్యే, శతభిషజముల
కు, రెండవపాదమందు,
కుంభశనిదశాసంవత్సరములు ౪కి,
భుక్తివాక్యము.
గౌ౩రా౨యు౧ఫ౯సం౧౦క్షే౧౨త్రి
౧౨ప ౪కి౧—స॥౮౩,
మిథునంజీవము- వృషభం దేహము

అంతర్దశలు,	మా-	ది-	ఘ-
మిథునబుధః	౫-	౬-	౮
వృషభశుక్రః	౯-	౭-	౩౫
మేషకుజః	౪-	౧-	౨౭
ధనుర్గురుః	౫-	౨౩-	౩౦
మకరశనిః	౨-	౯-	౨౪
కుంభశనిః	౨-	౯-	౪
మీనగురుః	౫-	౨౩-	౩౦
మేషకుజః	౪-	౧-	౨౭
వృషభశుక్రః	౯,	౭,	౩౫

౧౧ చక్రమహాదశా
ఆర్ద్ర, ఉష, జ్యే, శతభిషజములకు
మూడవపాదమందు.
మకరశనిదశాసంవత్సరములు ౪కి
భుక్తివాక్యము,
గౌ౩మూ౫వ్యా౪ర్వ్యా౬న౭రాలత్రి
౧౨తను౧౧స్ని౧—స॥ ౮౫
మిథునంజీవము- మకరము దేహము

అంతర్దశలు-	మా,	ది-	ఘ-
మిథునబుధః	౫-	౨	౨౮
సింహారవిః	౨-	౨౪-	౪౨
కటకచంద్రః	౧౧-	౨౫-	౪౬
కన్యాబుధః	౫-	౨-	౨౮
తులాశుక్రః	౯-	౧-	౪
వృశ్చికకుజః	౩-	౨౮-	౩౫
మీనగురుః	౫-	౧౯-	౨౫
కుంభశనిః	౨-	౭-	౪౬
మకరశనిః	౨-	౭-	౪౬

	అంతర్దశలు-	మా-	ది-	గ-
౧౨ చక్రమహాద్దశా, ఆర్ద్ర, ఉత్త, జ్యే, శతభిషజములకు, నాలగవ పాదమందు. ధనుర్గురుదశాసంవత్సరములు౧౦ కి భుక్తివాక్యము, ధ్రిజరాసి ౭తటమిున వాంతరగా ౩ర౨ శు౧—స॥౧౦౦- ధనుస్సుజీవము—మేషందేహము	ధనుర్గురుః	౧౨-	౦-	౦
	వృశ్చికకుజః	౮-	౧౨-	౦
	తులాశుక్రః	౧౯	-౬-	౦
	కన్యాబుధః	౧౦-	౨౪-	౦
	సింహరవిః	౬-	౦-	౦
	కటకచంద్రః	౨౮-	౬,	౦
	మిథునబుధః	౧౦-	౨౪-	౦
	వృషభశుక్రః	౧౯-	౬-	౦
	మేషకుజః	౮-	౧౨-	౦

ఇచ్చట.

ఆర్ద్ర—ఉత్తర—జ్యేష్ఠ—శతభిషగీనాలుగునక్షత్రములయొక్క నాలుగుపాదములకువాక్యభేదములుగలిగియున్నదని చేసియనిన యీ గ్రంథకర్తాభిప్రాయము ఈ ౪ నక్షత్రములో మొదటిపాదమునకు ధనక్షేత్రపరాంగమివాయనియు- రెండవపాదమునకుతాసాదత్రత్వున్నిధి దాసాయనియు- ౩ వ పాదమునకు చమూనూరాభోగిరాయధనత్రుణమనియు- నాలవపాదమునకు త్రిపురగుణవిత్తనసాయనివర్ణించబడిన యీక్రమము గ్రంథకర్తయొక్క ముఖ్యాభిప్రాయము- సవ్యాపసవ్యమార్గేణయని చెప్పబడియున్న శ్లోకార్థమునకు నొప్పదగినదికాయున్నది- మరికొందరుజ్యోతిషులభిప్రాయముసవ్యచక్రమందు ఆ వాక్యములలో ధనూరాదికిమేలాగున ప్రథమాదినాలుగు వాక్యములను గ్రహించిరో యాప్రకారమే అపసవ్యమందుధనురాంతమయిన నాలుగు రాసులకును అపసవ్యవాక్యములు దీంటిలోకడపటి నాలుగువాక్యములను గ్రహించవచ్చునని యభిప్రాయము చేయుక్తినిసాధించిచెప్పి యున్నారు అది సవ్యాపసవ్యమార్గేణయనేమపద్ధతికి- భేదముగలిగియున్నది- సమసూత్రములో భుక్తివాక్యముయొక్క క్రమము భేదపడడముపలన ధనక్షేత్రపరాంగమివయనిఆర్ద్రప్రథమపాదమునకితరులుచెప్పిన త్రత్వునిధి దాసచమూభాయనిచెప్పినది గ్రంథకర్త యభిప్రాయమునకు విరోధమని తోచుచున్నది. ... ...

శ్రీరస్తు.

కాలచక్రస్యోత్తరఖండ ప్రారభ్యతే,

సౌమ్యాంగీకృత దాంపత్యాం దూరీకృత మనోభవమ్॥
యస్య ప్రసాదతో విద్వాన్సకలం భద్రమశ్నుతే॥

సవ్యనక్షత్రపాదదశాభుక్తినిర్ణయః.

మూ॥ అశ్వినీకృత్తికాదిత్యసార్పహస్తసమీరణాః । పదాం
త్యమూలవిశ్వర్క్షాణ్యేతేషాం క్రమతో దశాః। చతుష్టయా
నాంపాదానాంపౌరంగావో చతుష్టయమ్॥౧॥

తా॥ అశ్విని, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, హస్త, స్వాతి, పూర్వాభాద్ర, రేవతి, మూల, ఉత్తరాషాఢ- ఈ ౧౦ నక్షత్రములయొక్క ప్రథమ ద్వితీయతృతీయచతుర్థపాదములకు క్రమముగా పౌరంగావో మాతా ససాధినక్షత్రదాసీచర్వణగః-రూపోత్రక్షున్నిధాయరంగం। వాణీచస్థంనధినక్షత్రం॥ ఈ వాక్యములు క్రమముగా దభుక్తులనక్షరసంజ్ఞలనుబట్టి తెలియవలెను.

మూ॥ యామ్యేజ్యచిత్రితోయర్క్షాణ్యుత్తరాభాద్ర తార
కాః। చతుష్టయానాంపాదానాంహంసశ్చేతి చతుష్టయః॥

తా॥ భరణి, పుష్యమి, చిత్త, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర ఈ ౫ నక్షత్రములు ముందు ముందు శ్లోకమందుదహరించిన క్రమమున, హంసశ్చవశాంబరపత్రిం॥ క్షున్నాళీకరగోభీమాచ॥ సుదధినక్షత్రజసితా। వామాంగారకో త్రక్షునిర్ధి। ఈ వాక్యములు నక్షత్ర పాదములకు వరుసగా చూచుకొనవలయుననుట,

అపసవ్యనక్షత్ర పాదదశాభుక్తి నిర్ణయః.

మూ॥ రోహిణీమఘవైశాఖవిష్ణ్వర్క్షాణాం హియోజయేత్।
పూర్వక్రమేణ వై తేషాం ధనత్క్షేత్రచతుష్టయమ్॥౩॥

తా॥ రోహిణి-మఖ-విశాఖ-శ్రవణనక్షత్రములయొక్క-౧, ౨, ౩, ౪ పాదములకు ధనక్షేత్రపరాంగమిపాతా సాదత్రిక్షున్నిధిదాసీ। వమూభోగిరాయధనక్షం॥ త్రిపురగుణవిత్తసహాయీనక్షత్రములకు పాదములకు ఈ వాక్యములు ముందు చెప్పిన క్రమమున నెరుంగవలయు.

మూ॥సౌమ్యార్ద్రాపూర్వప్రస్థాః స్వ్యైంద్రవసువారుణా।
స్యతేషామేవ జ్ఞేయంహి దశాఫలమిదంబుధైః।
త్రిష్వపి ధ్యానవాక్యాని చతుష్టయసమన్వితం॥౪॥

తా॥ మృగశిర, ఆర్ద్ర, పుబ్బ, ఉత్తర, అనూరాధ, జ్యేష్ఠ, ధనిష్ఠ, శతభిషక్, యీ నక్షత్రములకు - ముందు చెప్పినక్రమమున నాలుగుపాదములకు నాలుగు వాక్యములు జూడవలయు। అవ్వాక్యములెవ్వియనిన? త్రిష్వపి దానచమూభాగిరాయధనం క్షేత్రపరః। గోమహావాచాసదా త్రిష్వపి జనితమిరాం గారకం।యీనాలుగువాక్యములు నాలుగుపాదములకని యెరుంగవలయు-మరియునిచటనొకవిశేషముగలదు.

మూ॥వారుణోత్తరరౌద్రేంద్రనక్షత్రాణాంక్రమాదిహ।
ధనక్షేత్రేతినాక్యిశ్చ చతస్రభిరుదీరితం॥౫॥

తా॥శతభిషక్, ఉత్తర, ఆర్ద్ర - జ్యేష్ఠ - యీనక్షత్రములకు నెచ్చటవకునగాధనక్షేత్రమనువాక్యములతోగూడిన నాలుగువాక్యములచేనిచ్చట జెప్పబడినది, అవ్వాక్యములెవ్వియనిన, ధనక్షేత్రరాంగమిన, తెసాదత్రిష్వపి ధానీచమూభోగిరాయధనతః।త్రిపురగుణవిత్తసహి॥ ఇట్లుజూచుకొనుటముఖ్యపక్షము, గ్రంథకర్తాభిప్రాయమనితోచుచున్నది.

గ్రహదశాఫలనిర్ణయః.

రవిదశాఫలమ్.

మూ॥భానుదశాకరోతివివిధాపదమర్థనాశమంతిజ్వరాద
తిభయంపదవిచ్యుతించపిత్రాతిగుల్మగ్రహణీక్షయకంఠ
రోకాన్వశోకబంధుమరణంపిత్రైవగనాశమ్॥౬॥

తా॥ సూర్యదశాసమయమందు- పెక్కువిధములగునాపదలును, ద్రవ్యనాశనమును, పీడించుచున్నజ్వరాదులవలనమిక్కిలిభయమును, స్థానభ్రంశమును పైత్యముచేపీడయును, గుల్మరోగమును, గ్రహణీరోగమును, క్షయరోగమును, కంఠరోగమును, మూత్రముమొదలగువాటిచొక్కియు, బంధువులయొక్క-మరణమును, తండ్రికిగాని, తండ్రికిసమానులగువారుగాని నశించుటయును, సూర్యుడుతనదశయందునివియిచ్చునని॥

చంద్రదశాఫలం.

మూ॥చంద్రస్స్వబంధుజనసంగమకన్యకాత్తిమారోగ్యమంబ
రసుభూషణరాజపూజ్యం। దానక్రియాది సురభూసురభూ

షణంస్నానాదికంమృదుసుఖాన్నసుఖంకరోతి॥౭॥

తా॥ చంద్రదశాసమయమందు తన బంధువులతో చేరికయును, కల్యాణసంభవమును, యారోగ్యమును, మంచివస్త్రమును, భూషణములును, రాజపూజ్యమును, దానముమొదలగు సత్కార్యములచే దేవతలకు, బ్రాహ్మణులకు, సంతోషమును, స్నానముమొదలగుసుఖములను, మెత్తనిదియుసుఖమైనయన్నముభుజించుట చేతగలిగినసుఖమునిచ్చుననుట,

కుజదశా ఫలమ్,

మూ॥ భౌమఃకరోతితనుతాపవ్రణాదిభీతిం మిత్రస్వబంధుకలహంసహజాదినాశమ్। క్షేత్రార్థకీర్తిభవనచ్యుతిమాత్మహానింగుల్మాదికుష్ఠవిషశత్రుభయంకువృత్తిం॥౮॥

తా॥ కుజదశాసమయమందు శరీరమునకు ఉష్ణాధిక్యమును, వ్రణముమొదలగువానివలనగలిగినభీతియును, మిత్రులతోటి, బంధువులతోటిజగడమును అన్నతమ్ములకు చెరుపును, భూమిధనముకీర్తిగృహమువీటికి నాశమును, తనకుగండమును, గుల్మముమొదలగురోగము, కుష్ఠరోగమువీటివలనభయమును, విషభయమును శత్రుభయమును, కుత్సితజీవనమును జేయుననుట॥

బుధదశా ఫలమ్.

మూ॥ సౌమ్యఃకరోతినృపవిప్రమహత్ప్రసాదంవిజ్ఞానశీలనిగమాగమశాస్త్రబోధం। స్త్రీపుత్రలాభపశుభూషణగోగజాశ్వారోగ్యకీర్తివిజయంచపరోపకారమ్॥ ౯॥

తా॥ బుధదశాసమయమందు రాజులయొక్కయు బ్రాహ్మణులయొక్కయు విశేషానుగ్రహమును, విశేషజ్ఞానమును, ఆచారమును, వేదములయందు నాగమములయందు శాస్త్రములయందత్యంతపరిచయమును, స్త్రీలు పుత్రులు మొదలగు వారిలాభమును, పశువులు మొదలగుసొమ్ములును, యావులును నేనుగులును, గుఱ్ఱములును, రోగ రాహిత్యమును కీర్తిని, విజయమును, పరోపకారము చేయుననుట,

గురుదశాఫలం,

మూ॥ జీవఃకరోతి వివిధార్థసుఖంమహత్త్వం రాజ్యాభిషేకమవనీపతిపూజ్యమానం। స్త్రీపుత్రలాభసుఖభోజనభూషణాప్తిమశ్వాదివాహనసుఖంచ శివస్త్రలాభమ్॥౧౦॥

తా॥ గురుదశా సమయమందు పలువిధమైన ద్రవ్యముచేతగుసౌఖ్యము

ను, మహిమయును, పట్టాభిషేకుడగు రాజుచే పూజ్యమైనగౌరవమును, ఆ లుబిడ్డలవలనిలాభమును, సౌఖ్యభోజనమును, భూషణ లాభమును, గుఱ్ఱములు మొదలగువానిసౌఖ్యమును, మణులు మంచివస్త్రములుమొదలగువానిలాభమును జేయుననుట.

శుక్రదశా ఫలం,

మూ॥ శుక్రగకరోతిరమణీ రతిలాభమూ ప్తపుత్రాంబరార్థ
పశువాహనమర్థలాభం। గానక్రియానటనగోష్ఠిమహాత్ప్ర
తాపం సత్కీర్తి దాన విభవం సుజనైస్సులాభమ్॥ ౧౧॥

తా॥శుక్రదశాసమయమందు సౌందర్యచాతుర్యవతియగు యువతీరతిలాభమును, మిత్రులు, పుత్రులు, వస్త్రములుద్రవ్యముపశువులువాహనములు రత్నములు వీటియొక్క లాభమును, సంగీతము యొక్క తదుపయోగశ్రుతులయొక్క నటనముయొక్కప్రసంగమును, మిక్కిలితేజమును, మంచికీర్తినికలుగజేయు దానవైభవమును, సత్పురుష సాంగత్యములతోటి మంచిలాభమును జేయుననుట.

శనిదశాఫలమ్.

మూ॥మందగకరోతికలహాంతనురోగభృత్య బంధ్వార్తిమ
గ్నిరిపుభూతభయంవిషార్తిం। మానార్థహానిమహియానక
ళత్రపుత్రనాశంగృహాదికృషివాణిజగోవినాశమ్॥౧౨॥

తా॥ శనిదశాసమయమందు జగడమును, శరీరమునకు తీరనిరోగమును సేవించువారికి బంధువులకు పీడయును, నిప్పువలన, పగవారివలన, పిశాచగ్రహములవలనను భయమును విషపీడయును, మానహానియును, అర్థనష్టమును, భూమియువాహనముల నాలుబిడ్డలువీటికి నష్టదరిపోవుటయును, గృహముక్షేత్రముకృషిబేరము పశువులుపిల్లలయొక్కనాశమావశ్యము శనిచేగలుగుననుట.

రాహుకేతు సంబంధగ్రహదశాఫలమ్,

మూ॥రాహుగకరోతిపీడాంచవాతవ్యాధిం విషాద్భయమ్।
కేతునాజ్ఞానసిద్ధిశ్చసర్వశాస్త్రావలోకనమ్॥ ౧౩॥

తా॥ రాహుసంబంధగ్రహదశాసమయమందు దేహపీడయును వాతరోగమును విషమువలనభయమును చేయును, కేతువుచేజ్ఞానసిద్ధియు, నెల్లశాస్త్రములపరిశోధనమునుబడయుననుట.

సవ్యచక్రే దశాభుక్తిఫలాని.

సవ్యమేషకుజచక్రే దశావర్షాః- ౭ తత్ఫలం.

మూ॥ అంగారకో దేహపీడాంజ్వరంస్వక్షేత్రనాశనం।
కారాగృహప్రవేశంచ దేశభ్రమణమేవచ॥ మాతృహానింపి
తృద్వేషంబుణంచనయనక్షయం। నాసికాచ్ఛేదనంచైవ
పాదహీనంకరోతిచ॥ ॥౧౪॥

తా॥ అంగారకుడుతనదశా సమయమందు దేహాయాసమును- జ్వరసం
భవమును-జాతకుడు భూమినిపోగొట్టుకొనుటయును- కారాగృహప్రవేశ
మును- దేశభ్రమణమును తల్లిచావును- తండ్రితోపగయునప్పులవాని బా
ధయును- కండ్లుపోవుటయును- ముక్కుకోయబడుటయును- కాళ్లుపడిపో
వుటయునిట్టిఫలమును జేయును.

భుక్తివాక్యః॥ పౌరంగావోమాతాసహోబాధి॥ మేషో దేహః-ధనుజీవః॥

భుక్తులఫలములు- ధృవదినములు ౨౫ గ౧౨.

మేషకుజాదశాయాంమేషాంగారక భుక్తిమాసములు—౫ దినములు౨౬,
గడియలు- ౨౪ కి ఫలము.

మూ॥ రాజాగ్నిచోరరోగాదిరిపువర్గైశ్చప్రపీడితం। విష
బాధాభయంచైవభౌమేభౌమదశాగతే ॥౧౫॥

తా॥ కుజునిదశయందు కుజభుక్తివచ్చేనేని- రాజు- నిప్పు- చోర- రోగము
మొదలగు శత్రువులచేబీడింపబడుటయును- విషముచే బాధగలుగున
లుభయమునుజాతకునికిచ్చును.

మేషకుజదశాయాం వృషభశుక్రభుక్తిమాసములు ౧౨-ది-౧౩-గ-౧౨-కి- 2
ఫలం॥ మూ॥ వ్యాధిభిర్దుఃఖమాయాసం ధననాశముపైతిచ। భా
ర్యాద్వేషంప్రవాసంచ భౌమేశుక్రదశాగతే ॥౧౬॥

తా॥ మేషకుజదశయందు వృషభశుక్రభుక్తివచ్చేనే నిరోగములచేదుఃఖ
మును- వృథాయాసమును- ధననాశము- భార్యావిరోధమును- నన్యదే
శగమనమును జాతకుడుపొందును॥

మేషకుజదశాయాంమిథునభుక్తిమాసములు-౭ ది-౧౬-గ౪౮కి-ఫలం॥ 3

మూ॥ చోరైశ్చప్రణాశంసర్వస్వం రోగభీతిం రిపోర్భయం।
అంతఃపాకహంమనఃక్లేశంభౌమేబుధదశాగతే ॥౧౭॥

తా॥ మేషకుజ దశయందు మిథున బుధభుక్తివచ్చేనేని- తనకుగలసొమ్మం

తయుదొంగలచేసపహృతములు, రోగభయమును, శతృభయమును, మన
స్తాపములు- మనోదుఃఖమునిట్టిఫలములుగలుగునట॥

మేషకుజదశాయాంకటకచంద్రభుక్తిమాసములు- ౧౪ది౧౯ఘ౧౨వికి ఫలం॥

4 మూ॥ ముక్తామణింవస్త్రలాభం సంప్రాప్తిం బహుపుత్ర
తాం। ధనాగమంమహాసౌఖ్యంభౌమేచంద్రదశాగమె ॥౧౮॥

తా॥ కుజదశయందుచంద్రభుక్తివచ్చెనేనిముత్యములను- వస్త్రలాభము
లు- పెక్కుమందికొడుకులుగలుగుటయును- ద్రవ్యముచేరుటయును- మి
క్కిలిసౌఖ్యమునుగలుగుననట॥

మేషకుజదశాయాంసింహారవిభుక్తిమాసములు- ౪ ది.౬ ఘ. ఫలం॥

5 మూ॥ ప్రచండానాం‌శౌర్యేణసంగ్రామేవిజయోభవేత్॥
అర్థలాభఃపుత్రలాభోభౌమేరవిదశాగమె ॥౧౯॥

తా॥ అంగారకదశయందు సూర్యభుక్తిసమయమందు- జాతకుడుమిక్కి
లితీక్ష్ణమైన తేజముచేగలిగిన సద్దులేని పరాక్రమముచేయుద్ధమందువిజ
యము అర్థలాభము-పుత్రలాభముగలవాడగుననట॥

6 మేషకుజదశాయాం కన్యాబుధభుక్తిమాసములు-౧౦ది౧౬ఘ౪౮ కి ఫలం॥

మూ॥చోరబాధాంమనస్తాపంబంధుక్లేశంమనోవ్యథాం।
విదేశగమనాయాసంభౌమెబుధదశాగమె ॥౨౦॥

తా॥ కుజదశయందు బుధభుక్తిసమయమందు దొంగలభయమును- మన
స్తాపమును- బంధుక్లేశమును- మనోవ్యథయు- విదేశగమనాయాసమును
పొందుననుట॥

మేషకుజదశాయాం తులాశుక్రభుక్తిమాసములు-౧౩ది౧౩ఘ౧౨కి-ఫలం॥

7 మూ॥ వ్యాధిభిర్వ్యసనైశ్చింతా మన్యస్త్రీసంగమంతథా।
ధనహానింప్రయాణేన భౌమేభృగుదశాగమె ॥౨౧॥

తా॥ కుజదశయందు శుక్రభుక్తిసమయమున రోగములచేతను, వ్యసన
ములచేతను చింతయును- అన్యస్త్రీసంగమును- నితరదేశప్రయాణముచె
ధనహానియునుగలుగును.

8 మేషకుజదశాయాం వృశ్చికకుజభుక్తిమాసములు-౪ ది౨౬ఘ౨౪కి-ఫలం॥

మూ॥ జ్వరదాహంమనస్తాపంరిపువర్గైఃప్రపీడిత। విష
శస్త్రప్రబాధాంచభౌమేభౌమదశాగమె॥౨౨॥

తా॥ కుజదశయందు కుజభుక్తిసమయమందు- జ్వరముచేదేహతపనయు

సు, మనోవ్యథయును, శత్రుసమూహముచేపీడనొందుటయును, విషము, అగ్ని-శస్త్రము వీటివొకరి-బాధయునుగలుగుననుట.

మేషకుజదశాయాం ధనుగురుభుక్తిమాసములు

౮-ది ౧౩కి- ఫలము.

మూ॥ఆచారంజ్ఞానసిద్ధించధర్మార్థాదిసులాభకృత్ ।నృ
పైశ్వర్యంనృథంజ్ఞేయంభౌమేగురుదశాగమే॥౨౩॥

తా॥కుజదశయందుగురుభుక్తిసమయమందు, ఆచారసిద్ధియును, జ్ఞానసిద్ధియును, ధర్మార్థములు మొదలగుమిక్కిలిలాభమునుచేయునదియును, దేశాధిపతికున్నంతఐశ్వర్యమిచ్చునదియును, దృఢముగా తెలియదగినదియనుట.

సవ్యమేషకుజచక్రదశాసమాప్తా.

సవ్యవృషభ శుక్రచక్రదశా ప్రారంభః.

వృషభశుక్ర చక్రదశా వర్షాః -౧౬- తత్ఫలం,

మూ॥శుక్రక్షేత్రేఫలంచైవవాహనంరాజపూజనమ్। దానం
గీతాదికంపుత్రవర్ధనంశ్రీజనప్రియం॥బహుదారాఃమహా
భాగ్యంవస్త్రసిద్ధింమహాధనమ్। రాజితంకాంస్యబహుళం
వృషేశుక్రస్థితేగఫలమ్॥౨౪॥

తా॥వృషభశుక్రదశయందుశుక్రుడుండెనేని, వాహనములును, రాజసన్మానమును, దానమును, సంగీతము మొదలైనవియును, పుత్రవృద్ధి, ఐశ్వర్యముగలజనులతో స్నేహమును, పలువురుభార్యలును, మిక్కిలిసౌభాగ్యము..., మంచివస్త్రములుగలుగుటయును, వెండి, కంచు, విశేషముగాగలుగును.

మూ॥గ్రంథాంతరే॥శుక్రేస్వక్షేత్రసంయుక్తేవివాహంపు
త్రసంభవమ్।అర్థలాభంమహాసౌఖ్యందేవబ్రాహ్మణపూ
జనమ్ వాహనంఛత్రసంయుక్తం రాజపూజ్యంతథైవచ।
బంధుప్రీతికరంచైవశుక్రచక్రఫలంవదేత్॥౨౫॥

తా॥ వివాహమును, పుత్రసమృద్ధియు, అర్థలాభము, మిక్కిలిసుఖము, దేవబ్రాహ్మణభక్తియు, గొడుకుతోకూడవాహనారోహణమును, రాజపూజ్యత్వ, బంధువులకుప్రియమైనకార్యము జేయుటయును శుక్రచక్ర ఫలమింతయని తెలియవలయును.

వృషభశుక్రభుక్తివాక్యం॥ నక్షత్రదాసీవర్ష్యణగః॥ మకరో దేహః, మిథునంజీవః॥భుక్తులఫలములు॥ ధృవనెలలు ౨ దిన - ౭ గడి ౪౫ విఘ౪,

వృషభశుక్రదశాయాం మకరశనిచక్రభుక్తి మాసములు
౯ దినం ౧ గడియలు ౪ కి ఫలము.

మూ॥వీణావిలాసంవిజయంనగరగ్రామ నాయకః । రిపు
ఘ్నంమిత్రసంయోగంశుక్రేశనిదశాగమే॥౨౬॥

తా॥ వృషభశుక్రదశయందుశనిభుక్తివచ్చెనేనిజాతకుడు సమానగరగ్రామ నాయకుడగుచువీణాగానవికసితోల్లాసచిత్తమును,శత్రునాశమును,మిత్రసమాగమమును బొందుననుట.

వృషభ శుక్ర దశాయాం కుంభశని భుక్తిమాసములు
౯ దినం ౧ గడియ ౪క్కి, ఫలము,

మూ॥వ్యాధిభిర్వ్యసనాయాసైఃరతిభిశ్చప్రపీడితాః।దుఃఖీ
చాతిప్రయాణేనశుక్రేశనిదశాగతె ॥ ౨౭॥

తా॥ వృషభశుక్రదశయందుకుంభశనిభుక్తివచ్చెనేని, వ్యాధులజేతను, వ్యసనముయొక్కశ్రమచేతను, రతిలంపటచేతను, సంకటపడుటయును, ప్రయాణప్రయాసచేదుఃఖమునుగలుగుననుట॥

వృషభ శుక్ర దశాయాం మీన గురు భుక్తి మాసములు
౨౨ దినం ౧౭ గడియలు ౩౯కి ఫలము.

మూ॥ స్వధర్మశీలసంపన్నంవిద్యాశీలంధనాగమం। ఐశ్వ
ర్యంబంధులాభంచశుక్రేగురుదశాగమే॥౨౮॥

తా॥ శుక్రదశలోనుగురుభుక్తివచ్చెనేని,స్వజాతిధర్మనియమసమృద్ధియు విద్యాధ్యయననియమముద్రవ్యలాభము ఐశ్వర్యలాభమును బంధులాభము గలుగుననుట॥

సవ్య సింహావలోకనము.

దశాదిసంవత్సరములు౩ నెల ౪ దినం౧౯ గడియలు ౪౭
మీదటసింహావలోకనఫలము,

మూ॥ మీనాచ్చవృశ్చికేమాతేజ్వరోభవతిదేహినామ్। దేశ
త్యాగోర్థహానిశ్చమాతృబంధుపితుమృతిః॥౨౯॥

తా॥భుక్తినాథుడుమీనమునుండివృశ్చికమందుజేరెనేని, ప్రాణులకు జ్వరబాధయు, దేశత్యాగము, ద్రవ్యనాశము, తల్లియొక్కబంధువులకుతండ్రికిమృత్యువుగలుగును॥

వృషభ శుక్రదశాయాంవృశ్చిక కుజభుక్తి మాసములు
౧౫ దినం౨౪ గడియలు ౨౧కి ఫలము

మూ॥[illegible]లాభోభూపసంభవః॥

మనోత్సాహశ్చ విభవశ్శుక్రభౌమదశాగమే॥ ౩౦॥

తా॥ వృషభశుక్రదశలో వృశ్చికాంగారభుక్తి వచ్చెనేని, పిశాచగ్రహ సంబన్ధమువలన భూలాభము, భూపతిత్వము, మనసోత్సాహము, వైభవము గలుగుననుట.

వృషభశుక్ర దశాయాం తులాశుక్రభుక్తిమాసములు,
౩౬ దినం ౪ గడియలు ౧౪ కి ఫలం,

మూ॥ విజయం శత్రునాశంచ ప్రాసాదశయనస్థితిం। వివాహం
పుత్రసంప్రాప్తిం శుక్రే శుక్రదశాగమే॥ ౩౧॥

తా॥ వృషభశుక్రదశయందు తులాశుక్రభుక్తి వచ్చెనేని సర్వత్ర జయమును శత్రువాంతికి చెరుపును, మేడమీద మృదువైన పాన్పునందునికియును, వివాహమును, పుత్రప్రాప్తియు గలుగుననుట.

వృషభశుక్ర దశాయాం కన్యాబుధభుక్తిమాసములు
౨౦ దినం ౯ గడియలు ౫౩కి ఫలం.

మూ॥ బహుస్త్రీసంగమాప్నోతి ధనలాభం మహత్సుఖమ్।
చిత్రవస్త్రాదిలాభంచ శుక్రసౌమ్యదశాఫలం॥ ౩౨॥

తా॥ శుక్రదశా కన్యాబుధభుక్తియందు పలువుర యువతులతో మదనక్రీడా విహారమును, మిక్కిలి సుఖమును చిత్రవస్త్రములు మొదలగు మంచివస్త్రములు ధరించుటయును గలుగుననుట. సవ్యమండూకగతిః

దశావి సంవత్సరము ౯ నెల ౪ దినం ౨౭ గడియలు ౧౫
మీద మండూకగతిఫలం.

మూ॥ కన్యాయాః కర్కటేయాతే మాతుమరణం మాదిశేత్।
ఉత్తరాం దిశమాశ్రిత్య తీర్థయాత్రాభవిష్యతి॥ ౩౩॥

తా॥ భుక్తినాధుడు కన్యనుండి కర్కటకమందు జేరెనేని తల్లికి మరణమును, ఉత్తరదిక్కునందు తీర్థయాత్రయును లభించును.

వృషభశుక్రదశాయాం కటకచంద్ర భుక్తిమాసములు
౪౬ దినం ౧౩ గడియలు ౩ కి ఫలం.

మూ॥ దంతశూలం శిరోరోగం కామిలాపాండురోగకృత్।
ధనహానిం బంధుహానిం శుక్రే చంద్రదశాగతే॥ ౩౪॥

తా॥ వృషభశుక్రదశాచక్రమందు కటకచంద్రభుక్తి వచ్చెనేని పండ్లనొప్పియు తలనొప్పియును కామిలారోగమును, పాండురోగమును ధనహాని, బంధుహానిని జేయుననుట,

సవ్యసర్పగతిః.

దశాదిసంవత్సరములు, ౧౩ నెల ౫ దినం ౧౧ గడియలు

మీదటసర్పగతి ఫలం,

మూ॥కటకాచ్చహరౌయాతే వ్రణంభవతిదేహినాం।రా
జమూలాదర్థనాశంమిత్రబంధువధూమృతిః॥ ౩౫॥

తా॥ భుక్తినాధుడుకటకమునుండిసింహమునందు జేరెనేని, ప్రాణులయొ కరిశరీరములకు గాయములును, రాజమూలమునధననాశమును, మిత్ర బంధుస్త్రీమృతియును గలుగును,

8 వృషభశుక్రదశాయాంసింహరవిభుక్తిమాసములు

౧౧ దినం ౮ గడియలు ౪౮కి ఫలం.

మూ॥గండమాలాక్షిరోగంచబంధనంవిషఘాతకమ్। మనః
క్లేశసమాయుక్తంశుక్రేసూర్యదశాగతే॥ ౩౬॥

తా॥వృషభశుక్రదశయందు సింహరవిభుక్తి వచ్చెనేని గండమాలరోగమును, కండ్లరోగమును, కారాగృహప్రవేశమును, విషముచే మృతియును, మనోదుఃఖమును గలిగియుండుననుట. పునస్సవ్యమండూకగతిః,

దశాదిసంవత్సరములు ౧౪ నెల ౩ దినం ౨౦ గడియలు

౬ మీదట మండూకగతి ఫలం,

మూ॥సింహాచ్చమిథునేయాతే స్వస్త్రీవ్యాధిమృతిర్భవేత్।
అథవామాతృపీడాచధనధాన్యపశుక్షయః॥ ౩౭॥

తా॥ భుక్తినాధుడుసింహమునుండిమిథునమందు జేరెనేని, మండూకగతి యనబడును, దీనిఫలము, స్వస్త్రీవ్యాధిచేజచ్చును, అట్లుకానియెడలతల్లి వలనదుఃఖమును, ధనధాన్యపశునాశనమైనను గలుగును.

9 వృషభశుక్రదశాయాం మిథున బుధభుక్తి మాసములు,

౨౦ దినం ౯ గడియలు ౩కి ఫలం,

మూ॥ ధనలాభం మిత్రసౌఖ్యం సాహసం తుష్టమానసం। జ్ఞా
నవైరాగ్యసిద్ధించశుక్రేబుధదశాగమే॥ ౩౮॥

తా॥వృషభశుక్రదశయందు మిథునబుధభుక్తి వచ్చెనేని, ద్రవ్యమునొందుట, మిత్రునివలనసౌఖ్యమును, దాతృత్వమందు తెంపును, నిండిన మనస్సును, జ్ఞానవైరాగ్యసిద్ధియును, గలుగుననుట.

సవ్యవృషభశుక్ర దశాసమాప్తా.

సవ్యమిధునబుధచక్రదశాప్రారంభః,

సవ్యమిధున బుధచక్ర- దశావర్షాణి౯, తత్ఫలం,

మూ॥ మిధునేబుధచక్రేతుబుద్ధిజ్ఞానవిశారదః । స్థూలదేహో
మహాసౌఖ్యంవస్త్రసిద్ధిమహద్ధనం॥ క్షేత్రవృద్ధింబంధువృద్ధిం భో
జనంచయశోధనః। ఫలోదనప్రియశ్శ్రీమాన్ధనదానశ్చ మంత్రి
విత్ ॥ తీవ్రబుద్ధిసుఖీచైవవశీకృతసుపుత్రకః॥౩౯॥

తా॥ సవ్యమిధున బుధచక్ర దశాసమయమందు జాతకుడు బుద్ధియందు- జ్ఞానమందుచతురానునుడును- స్థూలదేహియును, శ్రీమంతుడు- ఫలభక్షణప్రియుడును ధనదానప్రియుడునుఆలోచనగలవాడును-తీవ్రబుద్ధిచేసుఖపడువాడును-తనకుస్వాధీనులైన సత్పుత్రులుగలవాడును-నగుచు- వస్త్రసమృద్ధియును, మహద్ధనమును, భూసమృద్ధియు- బంధుసమృద్ధియు, మంచిభోజనమును- మక్కిలి సౌఖ్యమును గలవాడగునునుట.

మిధునబుధచక్రభుక్తివాక్యం॥ రూపౌత్రత్రుసన్నిధాయలంగం॥ వృషభోదేహః- మిధునంజీవః॥ భుక్తులఫలములు, ధృవం నెలదినగలవి-౧౦.

మిధునబుధదశాయాం వృషభశుక్రచక్రభుక్తిమాసములు, ౨౦ది౨౪గ౩౫కి,ఫలం॥ మూ॥ ముక్తాభరణసంప్రాప్తిం వాజివాహనసంభవం।
గోలాభంభూమిలాభంచసౌమ్యేశుక్రదశాగమె ॥౪౦॥

తా॥ బుధదశశుక్రభుక్తిలో ముత్యములతోగూడిన సొమ్ములుగలుగుటయును, అశ్వలాభమును, గోలాభమును- భూలాభమును గలుగును॥

మిధునబుధదశాయాం మేషాంగారక భుక్తిమాసములు౧ది౨౪గ౩కిఫలం॥

మూ॥ పాపరోగాదినాశంచపుణ్యప్రాప్తింమహాయశః ॥
భూపతేరేకమంత్రిత్వం సౌమ్యేభౌమాదశాగమె ॥౪౧॥

తా॥ బుధదశయందు కుజభుక్తివచ్చెనేని, పాపమువలనగలిగినరోగము మొదలుగు వాటికినాశమును, పుణ్యప్రాప్తియును, మిక్కిలికీర్తియును- రాజునకు ముఖ్యమంత్రిత్వమును, సిద్ధించుననుట॥

మిధునబుధదశాయాం మీనగురుభుక్తిమాసములు, ౧౩దిం౧౨౨కి- ఫలం॥

మూ॥ ఖ్యాతిత్వంపుత్రలాభంచగురుదేవద్విజార్చనం । వ
స్త్రాలంకారసంప్రాప్తింసౌమ్యేజీవదశాగమె ॥౪౨॥

తా॥ బుధదశయందు గురుభుక్తివచ్చెనేని, కీర్తియును పుత్రలాభమును గురువులును, దేవతలను, బ్రాహ్మణులను పూజించుటయును వస్త్రాలంకారములు సిద్ధించుననుట.

మిధునబుధ దశాయాం కుంభశనిభుక్తిమాసములు, ౪ది౯గ౯కి. ఫలం॥

మూ॥ శిరోరోగంజ్వరంచైవశూలవ్యాధిసముద్భవాత్ ।
నానాక్లేశంమనస్తాపంసౌమ్యేసౌరిదశాగమె ॥

తా॥ బుధదశయందు శనిభుక్తివచ్చేనేని, తలనొప్పి, జ్వరబాధ, శూలరోగముగలుగుటవలనపలురోగంగులచే దుఃఖము, మనస్తాపముగలుగుననుట॥ మిధునబుధదశాయాంమకరశనిభుక్తిమాసములు ౪ది౯గ౯కి, ఫలం॥ కుంభభుక్తివత్॥ దీనిఫలముకుంభశనిభుక్తికిచెప్పినఫలమేను॥

మిధునబుధదశాయాం చాపగురుభుక్తి మాసములు—౧౮ది౯గ౭౨కి, ఫలం॥

మూ॥ యశస్సౌఖ్యధనప్రాప్తిం దేవబ్రాహ్మణపూజనం ।
పుత్రలాభంమనోత్సాహంసౌమ్యేజీవదశాగమె ॥౮౮॥

తా॥ బుధదశయందు గురుభక్తి వచ్చేనేని, కీర్తి, సౌఖ్యము, ధనముయువికలుగటమును, దేవతలయొక్క బ్రాహ్మణులయొక్క, అర్చనయును, పుత్రలాభమును, మనసోత్సాహమునుగలుగుననుట ॥

సవ్యసింహావలోకనం.

దశాది సంవత్సరములు, ౪నెల౯ది౧౦ గ౫౭ మీదట సింహావలోకనఫలం ॥

మూ॥ సింహావలోకసమయెజ్వరార్తింస్థాననాశనం। బంధునాశంవిదేశాప్తింసమానజనపీడనం॥జలేవాపతనంకూపేవిషశస్త్రాగ్నిజంభయం । మనోరుజంమహాదుఃఖం చాపాన్మేషగతేయదా ॥

తా॥ భుక్తినాథుడుధనుస్సునుండి మేషగతుడయ్యేనేనియది సింహావలోకనమని యభిధానము- తత్సమయ ఫలము జ్వరము గలుగుట స్థాననాశనముగుట, బంధువులుజచ్చుట, పరదేశముపోవుట, సమానజనులచే నవమానము, నీటిలోగాని, నూతిలోగానిపడుట, విషముచే, శస్త్రముచే గలిగిన భయమునొందుట, వ్యసనముగలుగుట, మిక్కిలికష్టపడుట యీఫలములు గలుగుననుట॥

మిధునబుధ దశాయాం మేషకుజభుక్తిమాసములు ౯ది౩ గ౧౪కి ఫలం॥

మూ॥ దేశత్యాగంశస్త్రబాధాంప్రాణహానింవ్రణాదికం।
బంధునాశంపుత్రనాశంసౌమ్యేకుజదశాగమె ॥౮౯॥

తా॥ బుధదశయందంగారక భుక్తివచ్చేనేని దేశమువిడువటయు శస్త్రబాధయు, ప్రాణహానియు, వ్రణములు మొదలగునవికలుగుటయును, బం

మిధున బుధదశాయాం వృషభశుక్రభుక్తిమాసములు
౨౦ దినం ౪౮ గడె ౩౫ కి ఫలం.

మూ॥ ముక్తాజలంసుతప్రాప్తి మశ్వారోహణసంభవం।
స్త్రీలాభంధనలాభంచసౌమ్యేభృగుదశాగమె ॥౪౭॥

తా॥ మిధునబుధదశ శుక్రభుక్తిలో- ముత్యముల లాభమును పుత్రసంభవము-అశ్వారోహణప్రాప్తియు- స్త్రీలాభముధనలాభమును-గలుగును॥

మిధున బుధ దశాయాం మిధునబుధభుక్తి మాసములు
౧౧ దినం ౨౦ గడియలు ౫౦కి ఫలం

మూ॥ద్యూతవాణిజ్యవిప్రాత్సైవస్వ సైశ్వర్యసుసంపదః।
సౌభాగ్యంచసుపుత్రాప్తిం సౌమ్యేబుధదశాగమె ॥౪౮॥

తా॥ మిధునబుధదశయందు మిధునబుధభుక్తివచ్చెనేని- జాతకుడు సుచరిత్వమును- సుపుత్రప్రాప్తిని- జూదముచే బేరముచే బ్రాహ్మణులుమొదలుగువారిచె సంపాదింబడిన యైశ్వర్యముగలవాడగునను॥

సవ్యమిధున బుధచక్రదశా సమాప్తా.

సవ్యకటకచంద్రచక్రదశావర్షాః- ౨౧ తత్ఫలం.

మూ॥ వస్త్రస్త్రీప్రాప్తించ ధర్మంచ పూర్ణచంద్రె శుభావహం। సౌభాగ్యంపుత్రలాభంచరత్నాభరణసిద్ధిదం। క్షీరపానం స్త్రియాస్నేహంపాయసాన్నప్రియంతథా।సంభోగయువతీచైవకర్కటస్థేకశాసిధా ॥ ॥౪౯॥

తా॥ కర్కటక చక్రమందు పూర్ణచంద్రుడుండెనేని యాదశయందు వస్త్రీలాభము- ధర్మబుద్ధియు- శుభముగలుగుట- సౌభాగ్యసమృద్ధియు- పుత్రప్రాప్తియు- రత్నాభరణసిద్ధియు- క్షీరపానము- యువతీస్నేహము- పాయసాన్నప్రియము- రతిసహిత్యమైన మదవతియునుగలుగునను ॥

క్షీణచంద్రదశాఫలం.

మూ॥ జ్వరరోగందివాస్వాపంపీతభార్యభయంతథా।
సురాపానంప్రియంకష్టంకర్కటస్థితనావిధా ॥౫౦॥

తా॥ క్షీణచంద్రదశయందు- జ్వరరోగమును- పగటినిద్రయును- విడువబడినభార్యవలని భయమును సురాపానమందు ప్రియమును, మిక్కిలికష్టమును- గాయమును గలుగును॥

భుక్తివాక్యం॥ వాణీవస్త్రంచధనతుష్టిః॥ కటకోదేహః- మీనంజీవః॥

భుక్తులఫలములు- ధ్రువం నెల౨ ది౨౭గ౫౮విగ౨౫.

కటకచంద్ర చక్రదశాయాం కటక భుక్తి మాసములు

౬౧ దినం ౧౬ గడియలు ౩౦కి ఫలం.

మూ॥ నృపాలాదర్థలాభంచవరనారీంసుపుత్రకమ్ । లో

కఖ్యాతింమహాత్సౌఖ్యంచంద్రేచంద్రదశాగమె ॥ ॥౫౧॥

తా॥ చంద్రదశాచంద్రభుక్తియందు రాజువలనధనలాభము, మంచికొడుకు

లును గుణవతియైనయువతియు, లోకఖ్యాతినిమిక్కిలిసౌఖ్యమునుపొందును॥

కటకచంద్ర దశాయాం సింహరవిభుక్తిమాసము

౧౮ దినం ౧౫ గడియలు ౩౨కి ఫలం.

మూ॥ శత్రునాశంప్రతాపంచ నిరోగత్వంధనాగమం । స

దావిజయమాప్నోతిచంద్రేసూర్యదశాగమె ॥౫౨॥

తా ॥ చంద్రదశయందు సూర్యభుక్తివచ్చెనేని- శత్రునాశనము శౌర్యము

రోగము లేమియును- ధనప్రాప్తియు యెల్లప్పుడు జయమునుపొందును.

కటకచంద్ర దశాయాం కన్యాబుధ భుక్తిమాసములు

౨౬ దినం ౧౧ గడియలు ౧౦కి ఫలం.

మూ॥ ఐశ్వర్యమతులంసౌఖ్యంగజాశ్వధనలాభదం। పుత్ర

మిత్రకళత్రాదీన్ చంద్రేబుధదశాగమె ॥ ॥౫౩॥

తా ॥ చంద్రదశయందు కన్యాబుధ భుక్తివచ్చెనేని- తక్కువగానియైశ్వ

ర్యమును సౌఖ్యమును- యేనుగలు గుర్రములు- ధనమువీటియొక్కలాభము

ను- పుత్రులను- మిత్రులనుభార్యమొదలగు బంధువులనిచ్చుననుట॥

కటకచంద్రదశాయాం తులాశుక్ర భుక్తిమాసములు

౧౬ దినం ౨౬ గడియలు ౩౨కి ఫలం.

మూ ॥ యానప్రదంచభూపత్వం బహుపత్నీసమాగమం ।

రజితంవస్త్రలాభంచచంద్రేభృగుదశాగమె ॥౫౪॥

తా ॥ చంద్రదశయందు శుక్రభుక్తివచ్చెనేని అందోళనప్రాప్తియు- భూపా

లత్వమును- బహుపత్నీ సంయోగమును- వెండియును- వస్త్రప్రాప్తి

ని యిచ్చుననుట.

కటకచంద్రదశాయాం వృశ్చికకుజ భుక్తిమాసములు

౨౦ దినం ౧౫ గడియలు ౨౧కి ఫలం.

మూ॥ విషబాధాం మహాక్లేశంధనవస్త్రవిహీనతాం ।

విద్యానాశం బంధునాశం చంద్రేకుజదశాగతె ॥౫౫॥

తా॥ చంద్రదశయందు కుజభుక్తివచ్చేనేని విషబాధను ధననాశనమును- వస్త్రహీనత్వమును- విద్యావిహీనతయును- బంధుక్షయమును చేయును॥

కటకచంద్ర దశాయాం చాపగురుభుక్తి మాసములు
౭ దినం ౯ గడియలు ౪౯ కి ఫలం.

మూ॥ విషనాశంమనోధైర్యంబహు స్త్రీపుత్రసంయుతం ।
విద్యాలాభంబంధుసౌఖ్యంచంద్రేజీవదశాగమె ॥౫౦॥

తా ॥ చంద్రదశయందు గురుభుక్తివచ్చేనేని విషధ్వంసమును- మనోధైర్యమును, పలుపుర స్త్రీలతోడను కొడుకులతోడను కూడికయును- విద్యాలాభమును, బంధు సౌఖ్యమును జేసునునుట.

కటకచంద్రదశాయాం మకరశని భుక్తిమాసములు
౧౧ దినం ౨౧ గడియలు ౩౮కి ఫలం.

మూ॥ కారాగృహగతంబంధుంవ్యసనంరోగసంభవం। పు
త్రనాశంమనస్తాపంచంద్రేమందదశాగతే ॥ ॥౫౭॥

తా ॥ చంద్రదశయందు శనిభుక్తివచ్చేనేని- కారాగృహ ప్రవేశమును, దాసుబంధకమును, విషయాసక్తిని, రోగసంభవమును- పుత్రనాశమును మనోవ్యసనమునునిచ్చును.

కటకచంద్రదశాయాం కుంభశని భుక్తిమాసములు
౧౧ దినం ౨౧ గడియలు ౩౮కి ఫలం.
మకరశనిభుక్తిఫల॥ మకరశనిభుక్తిఫలమేను.

కటకచంద్ర దశాయాం మీనగురుభుక్తిమాసములు
౭ దినం ౯ గడియలు ౪౯కి ఫలం.

మూ॥ విద్యాశ్చనృపజనైశ్చపూజాం పుత్రోత్పత్తిం సుఖంత
దా| ధనధాన్యసమృద్ధించచంద్రేగురుదశాగతే ॥౫౮॥

తా॥ చంద్రదశయందు మీనగురుభుక్తివచ్చెనేని- జాతకుడు విద్వాంసుడగుచు రాజుచేతను, జనులుచేతను- పూజను పుత్రోత్పత్తిని- సుఖమును-ధనధాన్యసమృద్ధినిబొందుననుట.

సవ్య కటకచంద్రదశా సమాప్తా.

సవ్యసింహరవిచక్ర దశావర్షాణి ౫ తత్ఫలం.
మూ॥ సింహాదిత్యేపుత్రనాశంనాశంక్షేత్రస్యభార్యయా ।
జలప్రమేహారోగాచ్చపైత్యరోగాద్భయంతథా॥ గ్రహణీ

మూలరోగంచసూర్యచక్రఫలంలభేత్ ॥ ॥౫౯॥

తా ॥ సింహమునుపొందిన రవిదశయందు పుత్రనాశనమును- భార్యచే భూనాశనమును- నీరుచురుకు- ప్రమేహరోగము యీరోగమువలనగాని- పైత్యరోగము వలనగాని భయమును - గ్రహణీరోగమును- మూలవ్యాధి నిపొందుట.

భుక్తివాక్యం॥ హంసశ్చవశాంబరపత్రం॥ వృశ్చికోదేహః- మీనంజీవః॥

భుక్తుఃఫలములు- ధృవందిన ౧౮-౫_౦.

సింహరవిదశాయామాదౌవృశ్చికకుజభుక్తిమాసములు-౪౨౬౬ఫలం॥

మూ॥ సువర్ణవిద్రుమాదీనిలభేద్యుద్ధమహాజయం । సాహ

సంతామ్రపాత్రంచసూర్యేభౌమదశాగమె ॥౬౦॥

తా॥ సింహరవిదశయందు వృశ్చికకుజభుక్తివచ్చేనేని_ బంగారము- పగడములుమొదలగునదియును-యుద్ధమందుజయమును- తెంపును-రాగిప్రాత్రలును పొందును.

సింహరవి దశాయాం తులాశుక్రభుక్తి మాసములు

౯ దినం ౧౮ గడియలు ౦కి ఫలం.

మూ॥ విషదాహంపుత్రనాశంజ్వరంచపశునాశనం । దేశ

త్యాగంమహాదుఃఖంసూర్యేశుక్రదశాగమె॥ ॥౬౧॥

తా॥ రవిదశలో శుక్రభుక్తివచ్చేనేని- విషభక్షణచే తాపమును- పుత్రనాశనమును- జ్వర సంభవమును- పశునాశనమును_ దేశత్యాగమును- మిక్కిలి దుఃఖమును కలుగుననుట.

సింహరవిదశాయాం కన్యాబుధభుక్తిమాసములు ౧౧ది౧౨కి ఫలం.

మూ॥ గమనంకార్యలాభంచ దేవబ్రాంహణపూజనం। రో

గంచబంధునాశంచరవౌబుధదశాగమె ॥ ॥౬౨॥

తా ॥ రవిదశయందు కన్యాబుధభుక్తి వచ్చేనేని. తిప్పటయును కార్యసిద్ధియును దేవబ్రాహ్మణపూజయునురోగబాధయును బంధునాశనమునిచ్చును.

సవ్య మండూకగతిః.

దశాతి సం ౧ నె౭ ది౭ మీదట మండూకగతిఫలం.

మూ॥కన్యాయాఃకర్కటేయాతేమాతృబంధువధూమృతిః।

ప్రవాసంరోగపీడాంచబంధుభిఃకలహంతదా ॥౬౩॥

తా॥ భుక్తినాథుడు కన్యనుండి కర్కటకమునకు జేరెనేని- తల్లియు బంధువులు- పెండ్లికూతురు వీరియొక్క-మరణమును, సంసారముతోకొత్తచో

టికిబోవుటయును- రో॥ఁ నను- బంధువులతో కలహమునిచ్చును, నిదియె సవ్యమండూకగతీఫలము.

సింహరవిదశాయాంకటకచంద్రభుక్తిమాసములు- ౧-౨ది౧౨లోకి ఫల॥

మూ॥ శత్రునాశంప్రతాపాచ్చ నిరోగత్వంధనాగమం।

సదావిజయమాప్నోతిసూర్యేచంద్రదశాగతే ॥౬౪॥

తా॥ సూర్యునదశయందుచంద్రభుక్తివచ్చేనేని - శౌర్యాతిశయమువలనశత్రునాశనమును - రోగరాహిత్యమును-నెల్లపుడువిజయమును-పొందుచుండుననుట॥

సవ్యసర్పగతిః.

దశాదిసం-౨నెల౨ది-౨౨మీదసర్పగతిఫలం.

మూ॥ కటకాచ్చహరౌయాతె ప్రిణంభవతిదేహినాం। ధనధాన్యవినాశంచశిరోరోగంమనోరుజం॥ ॥౬౫॥

తా॥ భుక్తినాధుడుకటమునుండిసింహమునకు జేరెనేనిసర్పగతియనిపేరు-అందుశుభఫలము-దేహులకువ్రణబాధయు- ధనధాన్యము మొదలగువానికినాశనము-శిరోరోగమును-మనోవ్యాధియునుపొందును॥

సింహరవిదశాయాం సింహరవిభుక్తిమాసములు- ౩కి ఫలం.

మూ॥ బహుప్రఖ్యాతిమాప్నోతిపూర్వవిత్తసమాగమం।

పుత్రోత్పత్తింద్రవ్యలాభంసూర్యేసూర్యదశాగమె ॥౬౬॥

తా॥ సింహరవిచక్రమందు రవిభుక్తివచ్చెనేని-మిక్కిలి కీర్తియును-నష్టద్రవ్యలాభమును- పుత్రోత్పత్తిని- ద్రవ్యలాభమును బొందును.

పునః మండూకగతిః.

దశాదిసంవత్సరములు ౨ నెల౧౦ ది-౨౨మీదట మండూకగతిఫలం.

మూ॥సింహాచ్చమిధునేయాతె స్వస్త్రీవ్యాధిమృతిర్భవేత్।

విదేశగమనంయాత్రాఉత్తరా దిశిగచ్ఛతి ॥౬౭॥

తా॥ భుక్తినాధుడు సింహమునుండి మిధునమునకుమండూకగతినజేరెనేని, తనభార్యకువ్యాధిచే మృతియును, విదేశగమనమైనను- ఉత్తరయాత్రమైననుగలుగును.

సింహరవిదశాయాం మిధుబుధభుక్తిమాసములు-౫ది౧౫కి-ఫలం॥

మూ॥ ధనజ్ఞానాంగనాశత్వంకర్మదోషసముద్భవం। శత్రుబాధాధననాశంచరవౌబుధదశాగతే॥ ॥౬౮॥

తా॥ రవిదశయందు మిధునబుధభుక్తివచ్చెనేని ధననాశమును జ్ఞానహా

శమునంగదై కల్యమును - బూర్వజన్మకర్మమునసేదైననొకదోషము గలు
గుటయును- శత్రుబాధచే ధననాశనమును జేయుననుట॥

సింహారవిదశాయాం వృషభశుక్రభుక్తిమాసములు-౯దిగు౮కిఫలం.

7 మూ॥ శీతజ్వరంశూలరోగం దేశత్యాగంమహావ్యథా।రా
జపీడాథనాశః స్యాత్సూర్యేశుక్రదశాగతే ॥౯॥

తా॥ సింహారవిదశయందు వృషభశుక్రభుక్తివచ్చేనేని- శీతజ్వరము- శూలరోగమును- దేశత్యాగమును- మహావ్యథయును- రాజులయొక్క-బాధచేద్రవ్యనాశమును గలుగును॥

సింహారవిదశాయాం మేషకుజభుక్తిమాసములు-౪ది ౬కి, ఫలం

8 మూ॥ వ్యాధితో బంధుపీడాంచ దేశత్యాగంరిపోర్భయం।
చండప్రతాపనాశంచభానౌభౌమదశాగమె ॥౧౦॥

తా॥ సూర్యదశయందు కుజభుక్తివచ్చేనేని- వ్యాధివలన బంధువులకు వ్యథయును, స్వదేశము విడుచుటయును పగవానివలనమునకరాములున్నా-తనతీక్ష్ణమైన శౌర్యమునకు హానియునుగలుగుననుట.

సింహారవిదశాయాం మీనగురుభుక్తిమాసములు- ౬కి-ఫలం.

9 మూ॥ వ్యాధిపీడాశనాభావం మధ్యేదుఃఖమహాభయం॥
లక్ష్మీనాశంయశోహానింసూర్యేజీవదశాగమె ॥౧౧॥

తా॥ రవిదశయందు మీనగురుభుక్తివచ్చేనేని- రోగపీడచేనన్నముహితములేకపోవడము_ నడుమనడుమ దుఃఖము, మృత్యువుశిద్ధించుననని మిక్కిలిభయమును- దరిద్రమును_ కీర్తికిచెరువును- సంభవించును.

సవ్యసింహారవిచక్రదశా సమాప్తా.

సవ్యకన్యాబుధచక్రదశావర్షాః ౯ తత్ఫలం.

మూ॥ కన్యాబుధస్థేశుభకర్మలాభం క్షేత్రాదివృద్ధింసుతధ
ర్మవృద్ధిం। స్థూలాంగయుక్తం ప్రియదర్శనంచసుపుష్పశ
య్యాదిషుసౌఖ్యమేతి ॥ ॥౧౨॥

తా॥ కన్యయందు బుధుడుండెనేని- శుభకర్మలు నడిపించును- భూములుమొదలగువాటికివృద్ధియును పుత్రవృద్ధిని- ధర్మసిద్ధిని- దేహముస్థూలమగుటయును_ స్నేహితులదర్శనమును, మంచిపువ్వులవాన్పు మొదలైనవాటియందైన సౌఖ్యానుభవము పొందును॥

భుక్తివాక్యం॥ తులాధనుర్మకరగోళిమాతా॥ కుంభోదేహాః_ కన్యాజీవః॥

భుక్తులఫలములు ధృవం సెలం దిూ ౫౭ వి౫ ౩౪.

కన్యాబుధదశా యామాదౌ కుంభశనిభుక్తిమాసములు

౫ దినం ౨ గడియలు ౨ూకి ఫలం.

మూ॥ దేహపీడారిపోఃపీడా స్థాననాశంమహద్భయం। అర్థ
నాశంమనఃఖేదంసౌమ్యేశనిదశాగమె ॥ ॥౭౩॥

తా॥ కన్యాబుధదశయందు కుంభశనిభుక్తివచ్చెనేని- దేహపీడయు- శత్రుపీడయు- స్థానభ్రంశమును-మిక్కిలిభయమును- ద్రవ్యనాశమును- మనోదుఃఖమును నిచ్చునట॥

కన్యాబుధ దశాయాం మకరశని భుక్తిమాసములు

౫ దినం ౨ గడియలు ౨ూకి ఫలం.

మూ॥ బంధనంశూలరోగంచ జ్వరబాధాంధనక్షయం।
నానాక్లేశంచసంవాదంసౌమ్యేమందదశాగమె ॥౭౪॥

తా॥ బుధదశయందు మకరశనిభుక్తివచ్చెనేని- కారాగృహప్రవేశమైనను, శూలరోగమైనను - జ్వరబాధమైనను. ధనక్షమైనను, పలుదెరంగులచేదుఃఖమును, శత్రువుచె వ్యాజ్యమును గలుగనునట.

కన్యాబుధదశాయాం ధనుగ్గురుభుక్తి మాసములు

౧౨ దినం ౨౧ గడియలు ౧౦ ఫలం.

మూ॥ విద్యాలాభంగురుత్వంచ దేవబ్రాంణపూజనం। అ
ర్థాలంకారభూషాధ్యం సౌమ్యేగురుదశాగమె ॥౭౫॥

తా॥ కన్యాబుధదశయందు ధనుగ్గురుభుక్తివచ్చెనేని- విద్యాప్రాప్తియు నాచార్యత్వమును- దేవబ్రాంహణ పూజయును- ద్రవ్యము, అలంకారము- భూషణమయివిగలవారియందు నాధిక్యమును గలుగును.

సవ్య సింహావలోకనం.

దశాదిసంవత్సరం౧ సెం౧ది౨౬౫౭ మీదట సింహావలోకనఫలం.

మూ॥ పితృబంధుమృతింవింద్యాబ్చాపాన్మేషగతేవునః।
దేశత్యాగోవిత్తనాశఃజ్వరోభవతి దేహినాం ॥౭౬॥

తా॥ భుక్తినాథుడు ధనుస్సునుండి మేషమందుజేరెనేని- తండ్రికి- బంధువులకు మరణతరుణమని తెలయవలెను, దేహులకు దేశత్యాగము- ద్రవ్యనాశనము, జ్వరమును గలుగనని తాత్పర్యము.

కన్యాబుధదశాయాంమెషకుజభుక్తిమాసములు౨ది౨౬గర౯కి ఫలం॥

మూ॥ అగ్నిదాహంజ్వరంఘోరం బంధుహానిం విషాది

కాం॥ రాజద్రోహం మిత్రత్వం సౌమ్యే కుజదశాగమే ॥౭౭॥

తా॥ బుధదశయందు కుజభుక్తి వచ్చెనేని, నిప్పులవలన కాలుటయు-భయంకరమైన జ్వరసంభవము-విషూచియుపద్రవమును, రాజద్రోహమును, స్నేహభావాభావమును గలుగుననుట.

5 కన్యాబుధదశాయాం వృషభశుక్రభుక్తి మాసములు-౨౦దిగ౫౩కి ఫలం॥

మూ॥ ధనలాభంచ మిత్రత్వం పుత్రలాభం మహోత్సవం।
ఇష్టార్థసిద్ధిమిత్యేవం సౌమ్యే భృగుదశాగతే ॥౭౮॥

తా॥ కన్యాబుధదశయందు శుక్రభుక్తి వచ్చెనేని ద్రవ్యలాభమును, చెలిమియును, సుతోత్పత్తియును- మిక్కిలి సంతోషమును- యిష్టసిద్ధిని, వశ్యము పొందుననుట.

6 కన్యాబుధదశాయాం మిథునబుధభుక్తి మాసములు-౨౦దిగ౩౫గకి ఫలం॥

మూ॥ ద్యూతవాణిజ్యహేతోశ్చ ద్రవ్యప్రాప్తిం మహోత్స
వం। స్త్రీసౌఖ్యం పుత్రలాభంచ సౌమ్యే బుధదశాగమే ॥౭౯॥

తా॥ బుధదశయందు బుధభుక్తి వచ్చెనేని, జూదము. బేరము, నీరెంటిసేపమువలన ద్రవ్యలాభమును, మిక్కిలిసంతోషమును, స్త్రీసుఖమును, పుత్రప్రాప్తియును గలుగును॥

7 కన్యాబుధదశాయాం కటకచంద్రభుక్తి మాసములు ౨౭ది౨౦గ౨౦కి ఫలం॥

మూ॥ మూకత్వంచ క్షయవ్యాధిం గురుహానిం మనోభయం।
లక్ష్యాదిపశునాశంచ సౌమ్యే చంద్రదశాగమే ॥ ॥౮౦॥

తా॥ బుధదశయందు చంద్రభుక్తి వచ్చెనేని-మూగతనమును- క్షయరోగమును- నాచార్యునికిజావును- మనస్సుకు భయమును, గుర్రము మొదలగు వాటికిని పశువులకును నాశనమును గలుగును.

8 కన్యాబుధదశాయాం సింహరవిభుక్తి మాసములు-౭దిగ౩౫కి ఫలం॥

మూ॥ క్రమేణ ద్రవ్యనాశంచ రిపుపీడాం మహద్భయం। అల
క్ష్మీభయసంప్రాప్తిం సౌమ్యే రవిదశాగమే ॥ ॥౮౧॥

తా॥ బుధదశయందు రవిభుక్తి వచ్చెనేని, వరుసగా నర్థనాశమును-శత్రుపీడను- మిక్కిలిభయమును, దరిద్రము వచ్చునసెడు భయము గలుగునట్టుగ లిగించును॥

కన్యాబుధదశాయాం కన్యావక్రభుక్తి మాసములు- ౧౧దిగ౩౫కి ఫలం॥

మూ॥ దేవార్చనరతో నిత్యమతులం సౌఖ్యమేతిచ। సౌభా
9 గ్యం జ్ఞానసిద్ధించ సౌమ్యే బుధదశాగమే ॥ ॥౮౨॥

తా ॥ బుధదశయందు కన్యాబుధచక్రము వచ్చెనేని- దేవపూజయందా సక్తియును, సుభగత్వమును, జ్ఞానసిద్ధియును, సమములేని సౌఖ్యము నుపొందును.

సవ్యకన్యా బుధచక్రదశా సమాప్తా.

సవ్యతులాశుక్రచక్రదశావర్షాః- ౧౬ ఫలం.

మూ॥ తౌళిక్షేత్రేశుక్రగయుక్తేవామాచారేచరత్యసౌ। కం

ఠలగ్నస్వర్ణమాలాంచిత్రభూషణసంభవం ॥ శృంగార

మందిరంచైవశయ్యాభోగమవాప్నుయాత్। వృద్ధస్త్రీభో

గసౌభాగ్యంధనధాన్యాదిసంభవం ॥ ॥౮౩॥

తా॥ తులారాశియందు శుక్రుడుండెనేని, నీచాతరుడువామాచారమందు చరించును, కంఠమందునంటుకొన్న కంఠియును- చిత్రములైనసొమ్ములును, చిత్తరవులచేవి స్తరించినగృహమును, పాన్పునందలివిశేషసుఖమును, వృద్ధస్త్రీభోగమును సుభగత్వమును ధనధాన్యవృద్ధిని పొందును॥

భుక్తివాక్యం॥ సుదర్శనశుక్రజసితా॥ తులాదేహాః కన్యాజీవః॥

భుక్తులఫలములు ధృవంనెలలు౨ దిన ౧౭౨౩ విఘ ౭౪౨.

తులాశుక్ర దశాయాంమాదౌ తులాశుక్రభుక్తి మాసములు

౩౭ దినం-౦ గడియలు ౮౭కి ఫలం.

మూ ॥ గీతనృత్యరతించైవ దేహేగంధానులేపనం । కృషి

వాణిజ్యసంప్రాప్తింశుక్రేశుక్రదశాగమె ॥౮౪॥

తా ॥ శుక్రదశయందు శుక్రభుక్తివచ్చెనేని సంగీతమందును- నాట్యమందునాసక్తియును, శరీరమందు వాసనగలచందనమునుబూసికొనుటయును, కృషియు, బేరమువ్యాపారసంభవమునిచ్చును.

తులాశుక్రదశాయాం వృశ్చికకుజభుక్తిమాసములు ౧౬ ది ౫౪౮౭కి ఫలం॥

మూ॥ పితృహానింజ్వరాత్పీడాంరాజవిగ్రహకారకం।మనో

దుఃఖంభ్రాతృహానింశుక్రేభౌమదశాగమె ॥ ॥౮౫॥

తా॥ శుక్రదశయందుకుజభుక్తివచ్చెనేని తండ్రికిచెరుపును, జ్వరమువలననాయాసము, రాజకోపభాజమును - మనోవ్యాధిని, సోదరులకుమృత్యువునిచ్చును॥

తులాశుక్రదశాయాంచాపగురుభుక్తిమాసములు ౨౩ది ౩౮౫కిఫలం॥

మూ॥ సద్ధర్మశీలసంపన్నంస్వర్ణలాభంమహాయశః। వి

ద్యాలాభంపుత్రలాభం శుక్రే జీవదశాగమే ॥ ॥౮౬॥

తా॥ శుక్రదశయందు గురుభుక్తివచ్చెనేని- సజ్జనులుకువలెధర్మనియమసమృద్ధియును- ద్రవ్యలాభమును- కీర్త్యతిశయమును, విద్యాప్రాప్తియు-పుత్రలాభమును బొందుచు.

తులాశుక్రదశాయాం మకరశనిభుక్తిమాసములు- ౯ది౭ఘ౩౫కి ఫలం,

మూ॥ బలహీనంభృత్యపీడాం నగరగ్రామనాయకం। సంవాదాగ్రహక్లేశంచ శుక్రే శనిదశాగమే ॥ ॥౮౭॥

తా॥ శుక్రదశయందు మకరశనిభుక్తివచ్చెనేని- శరీరదుర్బలమును- భృత్యులవలనసంకటమును, పెద్దయూరులకాధిపత్యమును, వివాదముచేగలిగిన కోపముచే నాయాసమును బొందును॥

తులాశుక్రదశాయాం కుంభశనిభుక్తిమాసములు, ౯ది౭-స౩౬కి ఫలం॥

మూ॥ దేహకార్శ్యం రిపోర్బాధాం వ్యాధిదుఃఖమనోరుజం। మిత్రాణ్యమిత్రతాం యాంతి శుక్రే శనిదశాగతే ॥౮౮॥

తా॥ శుక్రదశయందు కుంభశనిభుక్తివచ్చెనేని, శరీరము కృశించుటయును- శత్రుబాధభయమును, రోగమువలనదుఃఖమును- మనఃపీడయును, మిత్రులమిత్రులగుటయును, ఇత్యాది ఫలములబొందును॥

తులాశుక్రదశాయాం మీనగురుభుక్తిమాసములు- ౨౩ది౩ఘ౫౯కి ఫలం॥

మూ॥ లోహదేర్ధనలాభంచ రాజపూజాం శుభైర్యుతం। పుత్రలాభంజనప్రీతిం శుక్రే జీవదశాగమే ॥ ॥౮౯॥

తా॥ లోహము మొదలగువాటివలన ధనలాభమును- రాజపూజనము- నింటియందు శుభములు నగుచుండుటయును- పుత్రలాభమును, జనవశీకరమును బొందును॥

సవ్యసింహావలోకనం.

జన్మాదిసంవత్సరములు౮, ౮నె౧౧ది౨౯ఘ౫మీద సింహావలోకన ఫలం॥

మూ॥ మీనాద్వృశ్చికే యాతే జ్వరంభవతి దేహినాం। స్థాననాశం మనోదుఃఖం పితృసోదరపీడనం ॥ ॥౯౦॥

తా॥ భుక్తినాథుడు మీనమునుండి వృశ్చికమందుజేరెనేని, దేహులకు జ్వరబాధయును- స్థానభ్రంశమును- మనఃపీడయును - పినతండ్రి పెత్తండ్రులకు దుఃఖమునుగలుగును- దీనికి సింహావలోకనమని పేరు॥

తులాశుక్రదశాయాం వృశ్చికకుజభుక్తిమాసములు- ౬ది౫ఘ౮౪కి ఫలం॥

మూ॥ జ్వరంచపితృరోగంచ వ్రణరోగమవాప్నుయాత్ ।

భయోద్భవంచవిరసంశుక్రేకుజదశాగతే ॥ ॥౯౧॥

తా ॥ శుక్రదశయందు వృశ్చికకుజభుక్తి వచ్చెనేని, జ్వరమును, తండ్రికి కలిగినరోగమును, వ్రణమును, నిర్నిమిత్తకభయసంభవమును, లోకమంటు నెగతాళియును పొందును.

తులాశుక్రదశాయాం తులాశుక్రభుక్తిమాసములు-3 ౭ ది-౦౪-౨౭కి ఫలం॥ 8

మూ॥కృషిగోధనలాభంచజ్ఞానసౌఖ్యమరోగతాం। స్త్రీప్రి
యంపుత్రలాభంచశుక్రేశుక్రదశాగతే ॥ ॥౯౨॥

తా ॥ శుక్రదశయందు తులాశుక్రభుక్తివచ్చెనేని, కృషియందు యెద్దులావులలాభమును- జ్ఞానసుఖమును, ధనలాభమును, నిరోగత్వము, స్త్రీప్రియమును, పుత్రలాభమును బొందును॥

తులాశుక్రదశాయాం కన్యాబుధభుక్తిమాసములు ౨౦ది-౨౪-౩౪కి-ఫలం॥ 9

మూ ॥ ధనలాభంకార్యలాభంరత్నలాభంమనోత్సవం । ఇ
ష్టార్థసిద్ధిమాప్నోతిశుక్రేబుధదశాగతే ॥ ॥౯౩॥

తా ॥ శుక్రదశయందు కన్యాబుధభుక్తివచ్చెనేని, ద్రవ్యలాభమును, కార్యసిద్ధియు, రత్నలాభమును, ఇష్టార్థసిద్ధిని, మనోత్సాహమును బొందును.

తులాశుక్రచక్రదశా సమాప్తా.

సవ్యవృశ్చికకుజచక్రదశావర్షాః- ౭ ఫలం.

మూ॥వృశ్చికాంగారకేదాయెజ్వరభారభయావహం।శౌ
చనాశంశత్రుపీడామగ్నిదగ్ధగృహంతదా ॥ తదాస్యాదల్ప
బుద్ధించనోవిద్యావస్త్రభూషణం। నసౌఖ్యంభోజనంమం
దంసర్వదష్టైనమారకం। ఇత్యేవంకుజచక్రేణసర్వకార్యం
చనిష్ఫలం ॥ ... ... ॥౯౪॥

తా ॥ జ్వరభారముచే భయమునిచ్చును, ఆచారశూన్యమైయుండును, శత్రుపీడయునునగ్నిచేదగ్ధమైనగృహనివాసమును, నప్పుడప్పుడల్పబుద్ధి గలుగుచుండును చదువుగాని, వస్త్రములుగాని సొమ్ములుగాని లేకయుండును, అసౌఖ్యమును నాలస్యమైన భోజనమును, సర్వదష్టముచేజావునుసిద్ధించునిట్లువృశ్చికచక్రముచే సర్వకార్యముఫలము లేనిదియగుననుట ॥

భుక్తివాక్యం॥ వామాంగారకోత్రత్యునిధిః॥ కటకోదేహః- ధనుజీవః॥

భుక్తులఫలములు- ధృవంగినఅగ్గరామ్కి.

వృశ్చికకుజదశాయాంమాదౌకటకచంద్రభుక్తిమాసములు౨౦ది౧౪౨౧కి-

ఫలం॥ మూ॥ ముక్తాఫలస్యసంప్రాప్తింవిద్యాలాభంధనాగమం।
సుఖావహంమహాకీర్తింభానేచంద్రదశాగతె ॥౯౫॥

తా॥ వృశ్చికకుజదశయందు కటకచంద్రభుక్తివచ్చెనేని, ముత్యములుగలుగుటయును విద్యాలాభమును, ధనాగమమును, సుఖావహమును, దొడ్డకీర్తినిం బొందును॥

వృశ్చికకుజదశాయాం సింహరవిభుక్తిమాసములు- ౮ది-౨౬గ౩౦కి ఫలం॥
మూ॥ మౌక్తికాంబరభూషాఢ్యం సంగ్రామె విజయంతదా। ధనధాన్యాదిలాభంచభానెరవిదశాగతే ॥౯౬॥

తా॥ ముత్యములు వస్త్రములు సొమ్ములకు మేటియగుటయును, యుద్ధమందువిజయమును, ధనధాన్యాదిలాభమును సిద్ధించును॥

సవ్యమండూకగతిః.

జన్మాదిసంవత్సరములు-౨ నెం ౧ ది౧౧ గ౫౨ మీదమండూకగతిఫలం॥
మూ॥సింహేతుమిధునేయాతెస్వస్త్రీవ్యాధీమృతిర్భవేత్।
స్థానచ్యుతింమహాకష్టంజలశస్త్రభయంతదా ॥౯౭॥

తా॥ సవ్యమండూక సమయమందు తనభార్యవ్యాధిచే మరణము, స్థానభ్రంశము, మహాకష్టము, నీటిచేగాని శస్త్రముచేగాని భయమును గలిగియుండును॥

వృశ్చికకుజదశాయాం మిధునబుధభుక్తిమాసములు ౪ది-౨౩గ౮౩కి ఫలం॥
మూ॥ చోరేణబంధనావాప్తింశుభహానిరిపోర్భయం।అంతదాఽహమవాప్నోతిభానేబుధదశాగతె ॥ ॥౯౮॥

తా॥ దొంగలచేదగులుకొని కష్టబడుటయు- శుభకార్యము కులహానియు- శత్రుభయమును, లోపలతపనయును బొందును॥

వృశ్చికకుజదశాయాంవృషభశుక్రభుక్తిమాసములు-౧౫ ది ౧౮ గ ౮౯కి- ఫలం॥ మూ ॥ వ్యాధిభిర్వ్యసనైఃకష్ట మతిక్షీతింమనోరుజం। ధనహేతుప్రతాపేనభానెశుక్రదశాగతె ॥ ॥౯౯॥

తా॥ వృశ్చికకుజదశయందు శుక్రభుక్తివచ్చెనేని,రోగములచే,వ్యసనములచేతను కష్టమును, ధనవిషయమైన శత్రుత్వముచేగలిగిన మిక్కిలితపనచేమనోదుఃఖమును బొందును॥

వృశ్చికకుజదశాయాం మేషకుజభుక్తిమాసములు ౬ది-౨౪గ౭కి ఫలం॥
మూ॥ నృపచోరాగ్నిరోగాచ్చశత్రుజ్ఞాతిముఖాద్భయం।
విషశస్త్రజ్వరైర్బాధాంభానెభౌమదశాగమె ॥౧౦౦॥

తా॥ వృశ్చికకుజదశయందు మేషకుజభుక్తి వచ్చెనేని, రాజు, దొంగ, నిప్పు, రోగము, వీటివలన ను, శత్రువుజ్ఞాతి మొదలగువారివల ననుభయమును, విషము, శస్త్రము, జ్వరమువీట్లచేతను బాధయునుగలిగియుండును॥

వృశ్చికకుజదశాయాంమీనగురుభుక్తిమాసములు-౯ ది-౨౩ గ౧౦కి ఫలం॥ 6

మూ॥ ఆచారంజ్ఞానసిద్ధించధర్మార్థశుభలాభదం।నృపా
చ్చసంపదంనిత్యంభౌమెగురుదశాగమె ॥౧౦౧॥

తా॥ శుచిత్వమును, జ్ఞానసిద్ధియు, ధర్మముయొక్క-అర్థముయొక్క-లాభమునిచ్చుననియును, రాజువలననెడతెగనికలిమిని నిచ్చునదియగునని తాత్పర్యము॥

వృశ్చికకుజదశాయాంకుంభశనిభుక్తిమాసములు ౩ ది-౨౮ గ౧౭కి ఫలం॥ 7

మూ॥ అన్యస్త్రీవ్యసనంనిత్యంభృత్యశ్చాపహరేద్ధనం । బ
లహీనంసదారోగంభౌమెసౌరిదశాగమె ॥౧౦౨॥

తా॥ వృశ్చికకుజదశయందు కుంభశనిభుక్తివచ్చెనేని, విడువకపరస్త్రీయందునాసక్తియును, ధనమును భృత్యులపహరించుటయును- బలహీనమునెల్లప్పుడు రోగమునుగలిగియుండుననుట॥

వృశ్చికకుజదశాయాంమకరశనిభుక్తిమాసములు-౩ ది-౨౭ గ౧౩కి ఫలం॥ 8

మూ॥ కలహంబంధుభిశ్చైవశత్రుపీడాంధనక్షయం।కారా
గృహప్రవేశంచభౌమెశనిదశాగమె ॥ ॥౧౦౩॥

తా॥ వృశ్చికకుజదశయందు మకరశనిభుక్తివచ్చెనేని బంధువులతోకలహమును, శత్రుపీడయును, ధనక్షయమును కారాగృహప్రవేశమును బొందును

వృశ్చికకుజదశాయాంచాపగురుభుక్తిమాసములు-౯ ది-౨౩ గ౧౦కి ఫలం॥ 9

మూ॥ శత్రుపీడాదిభిర్ముక్తః ధనలాభంమనఃప్రియం।వైరా
గ్యంరోగసంప్రాప్తిఃభౌమెగురుదశాగమె ॥౧౦౩॥

తా॥ వృశ్చికకుజదశయందు ధనుర్గురుభుక్తి వచ్చెనేని, శత్రువులు మొదలగువారిచేవిడువబడిన వాడగుచును ధనప్రాప్తిని, మనఃప్రియమును, వైరాగ్యమును, రోగావాప్తినిబొందును॥

వృశ్చికకుజచక్రదశాసమాప్తా.

సవ్యధనుర్గురు చక్రదశావర్షాః-౧౦ ఫలం.

మూ॥ సర్వస్యాధికరంభాగ్యంసర్వసిద్ధికరంసుఖం। అధికా
రంపుత్రవృద్ధిం వస్త్రాభరణసిద్ధిదం ॥ మిత్రత్వంరాజసన్మా

సంభృత్యాదం బహుపుణ్యాదం । కృతిప్రతిష్ఠితం భోగం కీర్తిదం
వం హితమంత్రవిత్ ॥ పరోపకారనిరతం ధర్మవృద్ధికరం శు
భం। ధనధాన్యం చ సౌభాగ్యం గురుచక్రం దదాతిచ ॥౧౦౫॥

తా॥ ధనుర్గురుని దశయందు అన్నిటిని యతిశయించిన భాగ్యమును, సర్వకార్యసిద్ధిని జేయునదియును సుఖమైనదియును, యధికారమును, పుత్రలాభమును, వస్త్రాభరణసిద్ధిని, మిత్రత్వమును రాజసన్మానమును, భృత్యుల నిచ్చునదియును, విశేషపుణ్యము నిచ్చునదియును, కృతప్రతిష్ఠితమైన భోగమును కీర్తినిచ్చునదియును, హితమైన యాలోచన దెలుపునదియును, పరోపకారాసక్తిని, ధర్మవృద్ధినిచేయునదియును శుభమును, ధనధాన్యసమృద్ధిని సౌభాగ్యమునునిచ్చును.

భుక్తివాక్యం॥ పాపం గావోమాతా సోహాంధి ॥ మెషౌ దేహః ధనుర్జీవ ॥
భుక్తులఫలములు ధృవంనెగడికి.

ధనుర్గురుని దశాయాం మేషకుజభుక్తిమాసములు ౧౧ దినములు ౧౫ కి ఫలం॥

మూ॥ తీక్ష్ణకర్మప్రధానేన యత్నేనలభతే జయం । దానం
సుకీర్తిదం సౌఖ్యం జీవే భౌమదశాగమె ॥౧౦౬॥

తా॥ ధనుర్గురుని దశయందు కుజభుక్తివచ్చెనేని, వేడిమియైన కార్యమే ప్రధానముగాగల యత్నముచే జయమునొందుటయును, మంచికీర్తినిచ్చు దానమును, సౌఖ్యమును బొందును.

ధనుర్గురుని దశాయాం వృషభశుక్రభుక్తిమాసములు ౨౮ దినములకి ఫలం॥

మూ॥ బ్రాహ్మణైర్మనుజీవత్వం ధనలాభం రిపుఘ్నతాం। పూర్వా
ర్జిత క్షయం యాతి జీవేశుక్రదశాగమె ॥౧౦౭॥

తా॥ ధనుర్గురుని దశయందు శుక్రభుక్తివచ్చెనేని, బ్రాహ్మణులచే జీవనమును ధనలాభమును, శత్రునాశమును, ముందున్న ద్రవ్యక్షయమును పొందును.

ధనుర్గురుని దశాయాం మిథునబుధభుక్తిమాసములు ౧౦ దినములు ౨౫ కి ఫలం॥

మూ॥ నైశ్యేన ధనహానిం చ వంచకేన సుఖక్షయం। బంధునా
శం మనస్తాపం జీవే బుధదశాగమె ॥ ॥౧౦౮॥

తా॥ ధనుర్గురుని దశయందు మిథునబుధభుక్తివచ్చెనేని వంచకుడైన నైశ్యునిచే ద్రవ్యనాశమును సుఖమునకు హానియును బంధునాశమును మనస్తాపమును బొందును.

ధనుర్గురుని దశాయాం కటకచంద్రభుక్తిమాసములు ౨౫ దినములకి ఫలం॥

మూ॥ సాహసం ధనలాభంచరిపుఘ్నంధర్మసంగ్రహం।
యాసంచరాజ్య జ్యంచజీవేచంద్రదశాగమే॥ ౧౦౯॥

తా॥ ధనుర్గురుదశయందు చంద్రభుక్తివచ్చెనేని తెంపును ధనాగమమును శత్రునాశమును ధర్మసంగ్రహమును పాలకీయును రాజసన్మానమును బొందును.

ధనుర్గురుదశాయాంసింహరవిభుక్తిమాసములు౯ఫలం.   5

మూ॥యుద్ధేశత్రువినాశంచ భూలాభంరాజపూజ్యతా।
ధనధాన్యజయోత్సాహంజీవేరవిదశాగతే॥౧౧౦॥

తా॥ యుద్ధమందుశత్రునాశమును భూలాభమును రాజసన్మానమును, ధనముచేధాన్యముచే జయముచేగలిగినసంతోషమును బొందును.

ధనుర్గురుదశాయాంకన్యాబుధభుక్తిమాసములు౧౦ది౨౪ఫలం.   6

మూ॥పరస్త్రీవ్యసనాసక్తచిత్తఃకామవశాకులః। విస్మృతాశేషకార్యశ్చజీవేబుధదశాగమే॥౧౧౧॥

తా॥ ధనుర్గురుదశయందుకన్యాబుధభుక్తివచ్చెనేని పరస్త్రీసంబంధవ్యసనమందుతగులుకొనినచిత్తముగలవాడును మన్మథాధీనమోటవలన వ్యాకులమును మరచినసర్వకార్యములుగలవాడగునట.

ధనుర్గురుదశాయాంతులాశుక్రభుక్తిమాసములు౯దిం౨౪ఫలం.   7

మూ॥బ్రాహ్మణప్రార్థనాత్ప్రాప్తాదర్థాద్వ్యయ విమోచనం।జ్ఞానవైరాగ్యసిద్ధించజీవేశుక్రదశాగమే॥౧౧౨॥

తా॥ధనుర్గురుదశయందుతులాశుక్రభుక్తివచ్చెనేని బ్రాహ్మణప్రార్థనవలనబొందినధనములవలననష్టపీరుటయును జ్ఞానవైరాగ్యసిద్ధిపొందును

ధనుర్గురుదశాయాంవృశ్చికకుజభుక్తిమాసములు౮దిం౧౨ఫలం.   8

మూ॥తీక్ష్ణకర్మప్రారంభనంశౌర్యేణాత్మజయంతథా।జనస్తుతించసౌఖ్యంచజీవేభౌమదశాగతే॥   ౧౧౩॥

తా॥ ధనుర్గురుదశయందువృశ్చికకుజభుక్తివచ్చెనేనిశత్రువులకుచురుకుపుట్టించుకార్యారంభమును- శౌర్యముచే శత్రుజయమును జనస్తుతిని సౌఖ్యమునుబొందును.

ధనుర్గురుదశాయాం ధనుర్గురుభుక్తి మాసములు౧౪దిఫలం.

మూ॥గోలాభంచాశ్వలాభంధర్మార్థంరాజసేవనం। పుణ్యప్రాప్తిర్గురోర్లాభంజీవేజీవదశాగతే॥౧౧౪॥

తా॥ధనుర్గురుదశయందుధనుర్గురుభుక్తివచ్చెనేని గోలాభమును,అశ్వ

లాభమునుధర్మార్థలాభమును రాజసన్మానమును పుణ్యప్రాప్తిని, స
ద్గురులాభమునుబొందును.

సర్వథనుర్గురుచక్ర దశాసమాప్తా.

సర్వమకర శనిచక్ర దశా వర్షాః ౮ ఫలం,

మూ॥కులాంగనాసమాయోగోపుత్రదారాదినిగ్రహం। వి
దేశగమనాయాతంమకరేతుదశాగతె॥౧౧౫॥

తా॥ అన్యునిభార్యతోగూడుకొనుటయును అన్యామోహముచేత ద
న పెండ్లాము బిడ్డలను తరమగొట్టుటయును అన్య దేశమునకు బోవుట
యును సిద్ధించును.

భుక్తివాక్యం॥నక్షత్రదాసీచర్యణగః॥మకరోదేహః-మిథునోజీవః॥

భుక్తులఫలములు, ధృవందిన ౧౬౫౬విఽ౮౯|౭,

మకరశనిచక్రదశాయాంమాదౌమకరశనిభుక్తిమాసములు౨౦౭౫౮౬కిఫలం

మూ॥కులజాస్త్రీసమాయోగపుత్రదారాదినిగ్రహం। ప
శుపీడామర్థనాశంమందేమందదశాగమే॥౧౧౬॥

తా॥ అన్యకులాంగనాసంగమపొందుచేస్వాంగనాలింగనభంగమును బి
డ్డలుమొదలగు వారిని త్యజించుటయును- పశువ్యథయును ధన నాశము
నునొసంగును-

మకరశనిదశాయాంకుంభశనిభుక్తిమాసములు ౨౦౭౫౮౬కి ఫలం.

మూ॥జనేభ్యోవ్యథశీలత్వంపుత్రదారాదినిగ్రహమ్।భృత్య
క్షయంద్రవ్యనాశంమందేశౌరిదశాగమె॥౧౧౭॥

తా॥జనులవలనదుఃఖనియతమును బిడ్డ పెండ్లాము మొదలగు వారినినిగ్ర
హించుటయును భృత్యులునశించుటయును ద్రవ్యనాశమునుపొందును,

మకరశనిదశాయాంమీనగురుభుక్తిమాసములు౫౧౯౯౫౫కిఫలం,

మూ॥నగరగ్రామనాథత్వంపుత్రపౌత్రవివర్ధనమ్ । బం
ధుసౌఖ్యంమహారోగ్యంశనౌజీవదశాదమె॥౧౧౮॥

తా॥ మకరశనిదశయందు మీనగురు భుక్తివచ్చెనేని నగరగ్రామములకధి
కారమును, పుత్రపౌత్రాభివృద్ధిని బంధువులకుకుశలమును మిక్కిలి తనకు
ననామయమునుగలిగించును.

సర్వ సింహావలోకనము.

దశాదిమాసములుగండిరగ౫౭మీదటసింహావలోకనఫలమ్।

మూ॥మీనాచ్చపృష్ఠకేయా తెజ్వాలోభవతి దేహినాం। న్నా

నాక్లేశమవాప్నోతిమాతృబంధువధూమృతిః॥౧౧౯॥

తా॥ భుక్తినాథుడుమీనమునుండివృశ్చికమందు జేరనేని దేహులకు జ్వరము గలుగుటయును పలువిధములైన దుఃఖములును తల్లి బంధువులు పెండ్లి కూతురు వీరలకు మరణమునుసిద్ధించును.

మకరశనిదశాయాంవృశ్చికకుజభుక్తి మాసములు ౩ది౨౮గ౩౫కిఫలం.

మూ॥ దేశత్యాగంజ్వరందుఃఖంశత్రుభిఃపరిపీడనమ్। నిర్ధ
నంనిధనంవైరంమందేభౌమదశాగమే॥౧౨౦॥

తా॥ మకరశని దశయందు వృశ్చిక కుజ భుక్తివచ్చేనేని దేశమువిడుచుట యును జ్వరమును దుఃఖమును శత్రువులచే మిక్కిలిపీడింపబడుటయును నిర్ధనమును నాశమును విరోధమునుపొందును-

మకరశనిదశాయాంతులాశుక్రభుక్తిమాసములు౯ ది౧గ౮కిఫలం.

మూ॥ పుత్రమిత్రాదిసౌఖ్యంచ శోకకోపసమన్వితమ్। స్త్రీ
ద్రవ్యజీవనంలోభంమందేశుక్రదశాగమే॥౧౨౧॥

తా॥ మకరశనిదశయందు తులాశుక్రభుక్తివచ్చేనేని పుత్రులుమిత్రులుమొదలగు వారికి సౌఖ్యమును వ్యసనము కోపముతో గూడుకొనుటయును, స్త్రీద్రవ్యమూలకమైనజీవనమును లుబ్ధత్వమును గలుగుననుట,

మకరశనిదశాయాంకన్యాబుధభుక్తిమాసములు౫ది౨గ౨౮కిఫలం,

మూ॥ సౌభాగ్యంసౌఖ్యవిజయంబంధుసత్కారసంభవం।
ఐశ్వర్యజ్ఞానసిద్ధించమందేబుధదశాగమే॥౧౨౨॥

తా॥ మకరశనిదశయందుకన్యాబుధభుక్తివచ్చేనేని, సౌభాగ్యమును సౌఖ్యమును జయమును బంధువులకు మిక్కిలియుపకారమును ఐశ్వర్యజ్ఞానసిద్ధియును గలుగును॥

సవ్యమండూకగతిః.

దశాసం॥ ముల౨నెరది౭గ౮మీదట మండూకగతి ఫలం.

మూ॥ కన్యాయాఃకటకేయాతేమాతుర్మరణమాదిశేత్।
ఉత్తరాందిశియాత్రాశ్చ తీర్థయాత్రా భవిష్యతి॥౧౨౩॥

తా॥ భుక్తినాథుడు కన్యారాశినుండికర్కటకరాశియందు జేరనేనితల్లికి మరణము వచ్చుననియును ఉత్తరమునతీర్థయాత్రాసంభవమునుగలుగును॥

మకరశనిదశాయాంకటకచంద్రభుక్తిమాసములు౧౧ది౨౬గ౮౬కిఫలం

మూ॥ కార్యహానించమరణంవిద్వేషంచారిపీడనమ్।సర్వదా
కలహంచైవమందేచంద్రదశాగమే॥౧౨౪॥

తా॥ మకరశనిదశయందు కటకచంద్రభుక్తి వచ్చెనేని కార్యహానియు, మరణమును ద్వేషమును శత్రుపీడయును యెల్లప్పుడు కలహమును గలిగించును;

సవ్యసర్పగతిః,

దశాదిసంవత్సరములు ౩ నెలలు ౨ దినగళ ౫౦ మీదట సర్పగతిఫలం-

మూ॥ కటకాచ్చ హరింయాతే వ్రణోద్భవతి దేహినాం। రాజ

మూలాద్ద్రవ్యనాశమాప్తబంధువధూమృతిః॥ ౧౫॥

తా॥ దశానాథుడు కటకమునుండి సింహముందు జేరెనేని సర్పగతియని జెప్పగడునది. దేహులకువ్రణములును రాజమూలముగా ధననాశమును స్నేహితులు బంధువులు స్త్రీలు వీరికిజావునుగలుగును.

మకరశనిదశాయాంసింహరవి భుక్తిమాసములు ౨ది ౨౮గ ౪౫ఫలం.

మూ॥ పుత్రదారాద్రవ్యనాశంశత్రుపీడాంమహద్భయం।ని

ర్జీవనంచవైకల్యంనరం దేరవిదశాగమే॥ ౧౬॥

తా॥ మకరశనిదశయందుసింహరవిభుక్తివచ్చెనేని బిడ్డలు పెండ్లాము ధనమువీటికి నాశనమును శత్రుపీడయును దొడ్డభయమును బ్రతుకులేకపోవుటయును వైకల్యమును పొందును,

పునస్సవ్య మండూకగతిః

దశాదిసంవత్సరములు ౩ నెలలు ౬ దిన ౨౭ గడియలు ౩౨

మీదట పునస్సవ్య మండూకగతిఫలం.

మూ॥ సింహాచ్చమిథునేయాతే స్త్రియోవ్యాధిమృతిర్భవేత్।

ధనధాన్యపశుక్షేత్రబంధుమిత్రాదినాశనమ్॥ ౧౭॥

తా॥ ఈమండూకగతియందు తనభార్యకువ్యాధిచే మృతిగలుగును- ధనముధాన్యముపశువులు క్షేత్రబంధువులుమిత్రులుమొదలుగాగలవారికినాశమునుగలుగును.

మకరశనిదశాయాం మిథునబుధభుక్తిమాసములు౫ ది ౨౫గ ౪౦ఫలం,

మూ॥ యాగాదిసిద్ధిమారోగ్యంశ్రియంసంపత్కరంముదా।

గోధాన్యధనలాభంచమందేబుధదశాగమే॥ ౧౮॥

తా॥ మకరశనిదశయందు మిథునబుధభుక్తివచ్చెనేని యజ్ఞములు మొదలయిన సత్కర్మసిద్ధిని ఆరోగ్యమును లక్ష్మిసంపత్కరమును- గోవులుధనముధాన్యము వీటిలాభమునుగలుగును,

సవ్యమకరశనిచక్రదశాసమాప్తా.

సవ్యకుంభశనిచక్రదశావిశ్లేషః- ౮ ఫలం.

మూ॥ కుంభేస్మిం- చక్రసంయోగేవాతరోగీభవేన్నరః। కు
ష్టరోగయుతోనిత్యం బహుశస్స్వజ్వరాద్భయం ॥౧౨౯॥

తా॥ కుంభశని చక్రదశయందు మనుష్యుడు వాయురోగముగలవాడును, కుష్టురోగముతో కూడినవాడును, తరుచుగానిత్యము రెండువిధములైనజ్వరముచే భయముగలవాడునునగును॥

భుక్తివాక్యం॥ మీనాత్రికున్ని ధాయరంగం॥ వృషభో దేహః-మిథునోజీవః-
భుక్తులఫలములు, ధృవం ది౧౭గ౦౧౪౽వి౨౧౽.

కుంభశనిచక్రదశాయాం మాదౌ వృషభశుక్రభుక్తిమాసములు ౯ ది౭గ౩౭కి.
ఫలం॥ మూ॥ నగరగ్రామనాథత్వమైశ్వర్యంపుత్రసంభవం। పశు
లాభార్థలాభంచమందేశుక్రదశాగతే ॥౧౩౦॥

తా॥ కుంభశనిదశయందు వృషభశుక్రభుక్తివచ్చెనేని, ప్రధానపట్టణములకధికారియును, ఐశ్వర్యమును, పుత్రసంపదయును, పశులాభార్థలాభములనుబొందును॥ 1

కుంభశనిదశాయాం మేషకుజభుక్తిమాసములు ౮ ది౦గ౨౭కి ఫలం॥ 2
మూ॥ దేశత్యాగంవనేవాసందుఃఖవ్యాధిసమాకులం।చిం
తాశోకమహాభయాసంశనాభౌమదశాగతే ॥౧౩౧॥

తా॥ కుంభశనిదశయందు మేషకుజభుక్తివచ్చెనేని, స్వదేశమును విడుచుటయు, వనవాసమును, దుఃఖముచే రోగముచే వ్యాకులుడును, చింతచే వ్యసనముచే మిక్కిలి భయమును బొందును.

కుంభశనిదశాయాం మీనగురుభుక్తిమాసములు ౫ది౨౩గ౩౦కి ఫలం॥ 3
మూ॥ దయాయశశ్శ్రీధనవాన్ ధాన్యలాభస్సుపుత్రవాన్।
వస్త్రాభరణలాభశ్చమందేజీవదశాగమె ॥౧౩౨॥

తా॥ కుంభశని దశయందు మీనగురుభుక్తివచ్చెనేని, మనుష్యుడు దయయు, యశము, కాంతి, ధనముగలవాడును, ధాన్యలాభముగలవాడును, మంచిపుత్రులుగలవాడును, వస్త్రాభరణలాభముగలవాడునునగుననుట.

కుంభశనిదశాయాం కుంభశనిభుక్తి మాసములు ౨ ది౯గ౨౮కి ఫలం॥ 4
మూ॥ పుత్రవాహనహానించసంవాదంరోగపీడనం।యుద్ధ
ప్రపజయప్రాప్తిర్మందేమందదశాగతే ॥౧౩౭॥

తా॥ కుంభశనిదశయందు కుంభశనిభుక్తివచ్చెనేని, పుత్రులకు, వాహనములకుహానియును, వివాదమును, రోగముచే బాధయును, యుద్ధముల

యందు నపజయమును గలుగును॥

కుంభశనిదశాయాంమకరశనిభుక్తిమాసములు-౨ దిన ౧౨కి ఫలం॥

మూ॥ విరోధంపుత్రసంవాదంమనోవ్యాకులమేవచ । పశు
పీడాథనష్టంచ శనౌశనిదశాగతే ॥౧౩౪॥

తా॥ కుంభశనిదశయందు మకరశనిభుక్తివచ్చెనేని విరోధమును పుత్రులు
తో వివాదమును, మనోవ్యాకులమును పశుహాని, ద్రవ్యహానిపొందును॥

కుంభశనిదశాయాంధనుర్గురుభుక్తిమాసములు-౫ దిన ౧౩౦కి ఫలం॥

మూ॥ ధనాఢ్యశ్చమూధ్యక్షమిత్రలాభోన్నపప్రియః।ఐ
శ్వర్యకార్యసిద్ధించమందేగురుదశాగతే ॥ ॥౧౩౫॥

తా॥ కుంభశనిదశయందు గురుభుక్తివచ్చెనేని, ధననాయకుడు, సేనా
ధిపతియు, మిత్రలాభుడును, రాజులకుప్రియుడునునగుచునైశ్వర్యమును,
కార్యసిద్ధిని పొందును॥

సింహావలోకనం.

